కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : గురువారం, 6 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 62, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## చంద్రబాబు ప్రమాణానికి వెళ్తాను



02

## మోడీకి ప్రపంచ నేతల అభినందనలు



02



# ఎన్డీయే నేతగా.. మోడీ ఏకగ్రీవం



### బీజేపీకి సొంతంగా 240 సీట్లు.. ఎన్డీయే కూటమితో 292 సీట్లు

మోడీ నాయకత్వంపై ఎన్డీఏ నేతల విశ్వాసం

రాష్ట్రపతిని కలసి రాజీనామా లేఖ సమర్పించిన మోడీ

లోక్ సభను రద్దు చేయాల్సిందిగా క్యాబినెట్ తీర్మానం అందజేత

ఈనెల 8న ప్రధానిగా మరోమారు ప్రమాణం

**న్యూఢిల్లీ జూన్5 (నిఘా న్యూస్):** ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మా నించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి *మిగతా2లో..*



## బిజెపి కోసం... బిఆర్ఎస్ అవయవ దానం

బిజెపిని గెలిపించేందుకు బలహీనమైన అభ్యర్థులను పెట్టారు

మోడీకి గుణపాఠం చెప్పిన దేవుడు

రఘునందన్ రావును గెలిపించిన హరీష్ రావు

ఉమ్మడి ఎపి సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం

మీడియా సమవేశంలో సిఎం రేవంత్ రెడ్డి



*హైదరాబాద్ జూన్ 5(నిఘా న్యూస్):* ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉగాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్మలెంట్ ఎన్నికల్లో తమ విరీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్ని చ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్ధేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే *మిగతా2లో..*

## బాబు ఇంటివద్ద సందడే సందడి

సిఎస్ జవహర్ రెడ్డి, డిజిపి హరీష్ గుప్తా అభినందనలు

ఎమ్మెల్యేలు, ఎంపిల రాకతో పండగ వాతావరణం

భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు

*అమరావతి,జూన్ 5(నిఘా న్యూస్):* సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. బుధవారం ఉదయం చంద్ర బాబు నివాసానికి వెళ్లిన ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, మర్యాదపూర్వకంగా *మిగతా2లో..*



## కేంద్రంలో కీలక పాత్ర

జవాబుదారీ ప్రభుత్వాన్ని నడుపుదాం

ఎంపిలు, ఎమ్మెల్యేల భేటీలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు



**అమరావతి జూన్ 5(నిఘా న్యూస్):** ఎమ్మెల్యేగా తాను పూర్తి జీతం తీసుకుంటానని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీ ఎన్నికల్లో సంచలన విజయం తర్వాత జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలతో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఫలితాలు మరింత బాధ్యత పెంచా యని అన్నారు. 'నేను కూడా ఎమ్మెల్యేగా సంపూర్ణ జీతం తీసుకుంటా. ఎందుకంటే ఈ డబ్బు ప్రజల రక్తం, చమట, స్వేదం నుంచి వచ్చింది. ఆ డబ్బు ముట్టుకున్నప్పుడల్లా నాకు ఆ బాధ్యత అనుక్షణం గుర్తు రావాలి. ఒకవేళ నేను సరిగా పని చేయకుంటే ప్రతి రూపాయికి నన్ను చొక్కా పట్టుకుని నిలదీసే హక్కు ప్రజలకు ఉండాలి. అందుకే పూర్తి జీతం తీసుకుంటాను. ఆ తర్వాత ఇవ్వాల్సింది ఎలాగో ఇచ్చేస్తాను. అందరం కూడా జవాబుదారి ప్రభుత్వం ఎలా ఉంటుందో చూపిద్దాం.' అని పవన్ పేర్కొన్నారు. ఇది పండుగ చేసుకునే సమయం కాదని.. బాధ్యతతో ఉండాల్సిన సమయమని పవన్ కల్యాణ్ అన్నారు. చట్టాలను చేసేవాళ్లు ఎలా ఉండాలో చూపిద్దా మని పార్లమెంటుకు వెళ్లేది *మిగతా2లో..*



## చెల్లి కోసం రాయబరేలి ఖాళీ

వయనాడ్ రాయబరేలి నుంచి గెలిచిన రాహుల్

ఏ సీటును వదులుకుంటారన్న అంశంపై చర్చ

*న్యూఢిల్లీ జూన్ 5(నిఘా న్యూస్):* రెండుచోట్ల గెలిచిన రాహుల్ గాంధీ ఏ స్థానం వదులుకుంటారన్నది చర్చగా మారింది. వయనాడ్, రాయబరేలి నుంచి గెలిచిన రాహుల్ ఈ రెంటిలో ఏదో ఒకస్థానం నుంచి రాజీనామా చేయాల్సిందే. ఈ క్రమంలో యాన రాయబరేలికి రాజీనామా చేసి, చెల్లి ప్రియాంకను ఇక్కడ గెలిపించాలని చూస్తున్నట్లు *మిగతా2లో..*

## అరాచకత్వం... నియంతృత్వానికి గుణపాఠం

సహజ సంపదను దోచుకున్న వైసిపి

విధ్వంసానికి గురైన ఏపిని గాడిలో పెడతాం

పవన్ కళ్యాణ్ సంకల్ప బలం బాగా పనిచేసింది


భావితరాల భవిష్యత్ కోసం పునాదులు వేస్తాం

మీడియా సమావేశంలో చంద్రబాబు



**అమరావతి జూన్ 5(నిఘా న్యూస్):** విధ్వంసానికి గురైన ఎపిని గాడిన పెట్టి, పరిస్థితులను చక్కబెట్టడమే తమ ముందు న్న ప్రధాన బాధ్యత అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంతటి విధ్వంసా న్ని, ఇలాంటి పాలనను చూడలేదని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం కట్టబెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. విరీడియా సహా ప్రజలందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన విరీడియా సమావేశంలో *మిగతా2లో..*

## హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన



*హైదరాబాద్ జూన్ 5(నిఘా న్యూస్)* హైదరాబాద్ మహానగరంలో ఉన్నట్లుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. జంటనగరాల లో చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం ఎండవేడి బాగానే ఉండగా, అయితే సాయంత్రం కాగానే ఒక్కసారిగా దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దీనితో నగరంలోని అనేక చోట్ల ఉ రుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఇక జంట నగరలలో కొండాపూర్, గచ్చిబౌలి *మిగతా2లో..*

## బాబు సునామీలో... మట్టి కరచిన రాజకీయ కుటుంబాలు

శ్రీకాకుళంలో ధర్మాన బ్రదర్స్

విజయనగరంలో కనుమరుగైన బొత్స కుటుంబం

నెల్లూరులో మేకపాటి ఫ్యామిలీ

*అమరావతి జూన్ 5(నిఘా న్యూస్):* తెలుగుదేశం పార్టీ సృష్టించిన ఓట్ల సునామీలో రాజకీయ ఉద్దండులు అంతా కొట్టుకు పోయారు. ధర్మాన, బొత్స కుటుంబం, మేకపాటి కుటుంబాలు భారీ మూల్యం చెల్లించుకున్నాయి. పిల్ల చేపలే కాదు, పెద్దపెద్ద తిమింగళాలే కొట్టుకుపోయాయి. తరతరాలుగా నియోజకవర్గాల్లో పాతుకు పోయిన రాజకీయ కుటుంబాలు *మిగతా2లో..*



## పట్టపగలు దొరికిన దొంగ రేవంత్

పౌరుషం ఉంటే కెసిఆర్ హరీష్ రావును అరెస్ట్ చేయాలి

సిట్టింగ్ సీటును పోగొట్టుకున్న రేవంత్ పొంకనాలు

మీడియా సమావేశంలో రఘునందన్

*హైదరాబాద్ జూన్ 5(నిఘా న్యూస్):* పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని సమాజానికి తెలుసు అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు విమర్శలు చేశారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విరీడియాతో మాట్లాడుతూ సొంత జిల్లాల్లో ఎమ్మెల్సీ, ఎంపీ గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి పొంకణాలు కొడుతున్నారని, నేను ఎవరి దయాదాక్షణ్యాల విరీద గెలవలేదన్నారు. మల్కాజ్ గిరి సీటు ఎంతకు అమ్ముకున్నావు రేవంత్ రెడ్డి చెప్పాలని రఘునందన్ రావు అన్నారు. సిట్టింగ్ సీటు మల్కాజ్ గిరి ఓడిపోతే మాట్లాడని రేవంత్ రెడ్డికి *మిగతా2లో..*



# ఎన్డీయే నేతగా.. మోడీ ఏకగ్రీవం

(మొదటిపేజీ తరువాయి)

తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక



భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు. కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్న ఎన్డీయే ప్రతినిధి బృందం. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరారు. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయ నుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

## కేంద్రంలో కీలక పాత్ర

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల కోసం పని చేయడానికే అని గుర్తుంచు కోవాలన్నారు. రక్తం ధారబోసిన జనసైనికులు, వీర మహిళలు పార్టీని గెలిపించారని చెప్పారు. 'కేంద్రంలో కీలకం కాబోతున్నాం. ఎంపీలు ఉదయ్, బాలశౌరికి చాలా బాధ్యత ఉంది. ఢల్లీ జనసేన ఎంపీల కదలికలను ప్రతి ఒక్కరూ పరిశీలిస్తారు. జాగ్రత్తగా ఉండాలి. ఇది అద్భుత విజయం. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గెలవడం చారిత్రాత్మక విజయం.' అని పవన్ పేర్కొన్నారు. ఇప్పుడు ఎంత బాధ్యతగా ఎలా పని చేశామో అంతకు మించిన స్థాయిలో ఇక నుంచి కూడా పార్టీ కోసం పని చేయాలని జనసేన నేత నాదెండ్ల మనోహర్ సూచించారు.

## మోడీకి ప్రపంచ నేతల అభినందనలు

**న్యూఢిల్లీ జూన్ 5(నిఘా న్యూస్):** లోక్‌సభ విజయం సాధించి మూడో సారి మోదీ ప్రధాని పీఠం ఎక్కేందుకు సిద్ధమైన సందర్భంగా మోదీకి వివిధ దేశాల అధినేతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఎక్స్ వేదికగా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. భారత్, ఇటలీ మధ్య స్నేహ బంధాన్ని బలోపేతం చేయడానికి, రెండు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం పరస్పర సహకారం దిశగా కలిసి పనిచేయాలని మెలోనీ పేర్కొన్నారు. పొరుగు దేశాల్కెన నేపాల్, శ్రీలంక, భూటాన్‌తో పాటు పలువురు దేశాల అధినేతలు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో సాధించిన ప్రగతి, శ్రేయస్సుపై భారత ప్రజలు నమ్మకాన్ని చూపించారని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘె ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్‌తో భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు శ్రీలంక ఎదురు చూస్తోందని ట్వీట్ చేశారు. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించినందుకు ప్రధాని మోదీకి మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మెయిజ్జు అభినందనలు తెలిపారు. భారత్ మాల్దీవుల మధ్య స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఎదరుచేస్తున్నా అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.నేపాల్ పీఎం కమల్ దహల్ ప్రచండ మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎక్స్ వేదికగా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. నేపాల్ పీఎంతో పాటు భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్‌గే కూడా మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. చారిత్రాత్మకంగా మూడో సారి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. మారిషస్ ప్రధాని ప్రవింద కుమార్ కూడా మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నేతృత్వంలో భారత్ విశేష పురోగతి సాధిస్తూనే ఉంటుందని అన్నారు.

## బాబు ఇంటివద్ద సందడే సందడి

(మొదటిపేజీ తరువాయి)

కలిసి అబినందనలు తెలిపారు. ఇక, చంద్రబాబును కలిసిన వారిలో పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.. మాజీ డీజీపీ ఆర్పీ ఠాగూర్ సైతం కాబోయే ఏపీ సీఎంకు శుభాకంక్షలు తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబును కలిసేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు, గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆయన నివాసానికి చేరుకున్నారు. సీఎస్ జవహర్ రెడ్డి, మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ చంద్రబాబు నివాసానికి వచ్చారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపేందుకు అక్కడికి చేరుకున్నారు. పర్యావరణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చంద్రబాబుని కలిసేందుకు ఉండవల్లిలోని ఆయన ఇంటికి వచ్చారు. అలాగే గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున తరలివచ్చారు. నందమూరి బాలకృష్ణ, కేశినేని చిన్ని, బోండా ఉమా, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, నక్కా ఆనంద్ బాబు, గద్దె రామ్మోహన్, కొలుసు పార్థసారథి చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. డోలా బాలవీరాంజనేయ స్వామి, ధూళిపాళ్ల నరేంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, అయితాబత్తుల ఆనందరావు, బోడె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్ తదితరులు వచ్చారు. దీంతో టీడీపీ అధినేత చంద్రబాబు ఇంటి వద్ద సందడి వాతావరణం చోటు చేసుకుంది. మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది. సునావిరీల దూసుకెళ్లింది. వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేసి.. మిగిలిన స్థానాలన్నింటినీ కూటమి తన ఖాతాలో వేసుకుంది. చంద్రబాబు నివాసం వద్ద భద్రతను అధికారులు మరింత పెంచారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు కీలకంగా కావడంతో నేషనల్ మీడియా సైతం చంద్రబాబుకు అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ఇక రాజకీయ ప్రముఖులతో పాటు అధికారులు చంద్రబాబును కలిసేందుకు క్యూ కడుతున్నారు. అలాగే చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు కేశినేని చిన్ని, బోండా ఉమా, డోలా బాలవీరాంజనేయ స్వామి, ధూళిపాళ్ల నరేంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, అయితాబత్తుల ఆనందరావు, బోడె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్ తదితరులు వచ్చారు. అధికారులు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ జవహర్ రెడ్డి, మాజీ డీజీపీ ఆర్పీ ఠాగూర్ తదితరులు చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన

(మొదటిపేజీ తరువాయి)

మాదాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం ఇలా అనేక ప్రాంతాల్లో గాలి ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఇక సిటీ మరో వైపు చూస్తే బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, పాత బస్తీ, మలక్ పేట, నాంపల్లి, నారాయణగూడ, బషీర్ బాగ్, అబిడ్స్ ప్రాంతాల్లో కూడా ఎడతెరపి కూడిన వర్షం కురుస్తోంది. దింతో నగరంలోని అధికారులు అప్రమత్తయ్యారు. ముఖ్యంగా వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరారు. గత రెండు మూడు రోజులుగా ఉదయంపూట వాతావరణం వేడిగా ఉన్న సాయంత్రం అయ్యేసరికి వర్షాలు కురుస్తున్నాయి. దీనితో నగర ప్రజలు కాస్త ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదలడంతో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపుతున్నాయి. మూడు రోజుల కిందట నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. అదేరోజు అటు ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోనూ గత మూడు రోజుల నుంచి ఏదో చోట తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి బయలుదేరే సమయంలో వాన పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు కొన్ని మార్గాల్లో ఇబ్బంది పడ్డారు. అమీరీన్‌పూర్, కిష్టారెడ్డిపేట, కూకట్ పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. సరూర్ నగర్, సైదాబాద్ లలో వర్షం పడుతోంది. అటు మియాపూర్ నుంచి ఇటు వనస్థలిపురం వరకు సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యాప్తంగా మరికొన్ని గంటలపాటు వర్షం కురుస్తుందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 3.1 నుంచి 4 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావం, నైరుతి రుతుపవనాల వ్యాప్తితో మరో రెండు, మూడు రోజులు తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వర్ష సూచన ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి ప్రజల్ని అప్రమత్తం చేశారు.

## బిజెపి కోసం... బిఆర్ఎస్ అవయవ దానం

(మొదటిపేజీ తరువాయి)

మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని వెల్లడిరచారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే 2024లో ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్ 7 చోట్లలో డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని బీజేపీని గెలిపించారన్నారు. జేపీని గెలిపించడానికి కేసీఆర్ బలహీనమైన అభ్యర్థులను పెట్టారంటూ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో హరీష్ రావు బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి మళ్లించారన్నారు. కేసీఆర్, హరీష్ కలిసి మెదక్ లో బీజేపీని గెలిపించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 37 శాతం ఓట్లున్న బీఆర్ఎస్‌కు 16 శాతానికి చేరిందన్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులను రాహుల్ గాంధీ ఏకం చేశారని చెప్పారు సీఎం రేవంత్. మోదీ వ్యతిరేక విధానాలను రాహుల్ ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణలో వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో కోరామని.. 8 మంది తమ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. వందరోజుల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయి. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేం భావిస్తున్నాం. 8 మంది ఎంపీలను గెలిపించి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మాకు 3 సీట్లు వస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య 8కి చేరింది. భారాస ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఆ 7 సీట్లలో భాజపాను గెలిపించి అవయవదానం చేశారు. భారాస నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి భాజపా నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారు. మెదక్‌లో కాషాయ పార్టీ విజయానికి హరీశ్‌రావు సహకారం అందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజల తీర్పును గౌరవించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదన్నారు. ఎన్‌డిఏ మిత్రపక్షాలు మోదీని రాజీనామా కోరాలన్నారు. మోదీ హుందాగా రాజీనామా చేసి ప్రధానిగా తప్పుకుంటే బాగుంటుదని తెలిపారు. రాజకీయ విలువలు చెప్పడానికే మోదీ కానీ వాటిని పాటించరని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగితే దేవుడే గుణపాఠం చెప్పాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డి, ఇండియా కూటమికి సమానంగా ఫలితాలు వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి . మోదీ గ్యారెంటీ పేరుతో వెళ్తే జనం తిప్పికొట్టారని చెప్పారు. మోదీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు చెప్పారన్నారు. ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివని చెప్పారు. గెలుపు, ఓటమి అన్నిటికీ పీసీసీ చీఫ్ గా, సీఎంగా తనదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. తమకు ఎవరితో ఎలాంటి భేషజాలు లేవని చెప్పిన సీఎం రేవంత్, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడుతామన్నారు. ఏపీ ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. అలాగే ఇప్పుడు హైదరాబాద్ పూర్తిగా తెలంగాణ రాజధాని అని, మిగతా సమస్యలప ఇకముందు కలిసి చర్చించుకుంటా మని అన్నారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్., కడియం శ్రీహరి, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు సునామీలో... మట్టి కరచిన రాజకీయ కుటుంబాలు

(మొదటిపేజీ తరువాయి)

సైతం కూకటివేళ్లతో పెకలించుకు పోయాయి. కుటుంబ రాజకీయాలతో జిల్లాలను హస్తగతం చేసుకున్న నేతలు తుడిచిపె ట్టుకుపోయారు. శ్రీకాకుళం జిల్లా రాజకీయాల నుంచి ధర్మాన కుటుంబాన్ని వేరుచేసి చూడలేం. అంతలా జిల్లా రాజకీయాల్లో చొచ్చుకు పోయింది ఆ కుటుంబం. తెలుగుదేశం సృష్టించిన సునావిరీలో ధర్మాన ప్రసాదరావు తోపాటు ఆయన సోదరుడు కృష్ణదాసు ఇరువురి అడ్రస్ గల్లంత్కెంది. మంత్రి హోదాలో శ్రీకాకుళం నుంచి పోటికి దిగిన ధర్మాన ప్రసాదరావు ఘోరంగా ఓటమి పాలయ్యారు. ఆయనపై పోటి చేసిన గొండు శంకర్, ఏకంగా 52,521 ఓట్ల మెజార్టీ సాధించారు. శ్రీకాకుళం నియోజకవర్గ వాసులకు పెద్దగా పరిచయం కూడా లేని ఓ అభ్యర్థి చేతిలో ధర్మాన తలవొంచారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మూడుసార్లు మంత్రిగా పనిచేసిన ధర్మాన ఇంత ఘోరంగా ఓటిపాలవ్వడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. అలాగే ఆయన సోదరుడు ధర్మాన కృష్ణదాస్ సైతం బొక్కబోర్లాపడ్డారు. ధర్మాన కుటుంబానికి కంచుకోట అయిన నరసన్నపేట నుంచి నాలుగు సార్లు విజయం సాధించిన కృష్ణదాస్, పాత ప్రత్యర్థి బగ్గు రమణమూర్తి చేతిలో ఓటమి

పాలయ్యారు. కృష్ణదాస్‌పై రమణమూర్తి ఏకంగా 30వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపొందడం విశేషం.ఉత్తరాంధ్ర జిల్లాలో మరో కీలక కుటుంబం రాజకీయాల నుంచి తుడిచిపెట్టుకు పోయింది. విజయనగరం జిల్లాను శాసించిన మంత్రి బొత్స కుటుంబ సభ్యులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారు. చీపురుపల్లిలో బొత్స సత్యనారాయణపై తెలుగుదేశం సీనియర్ నేత కళా వెంకట్రావు 11,971 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కళా వెంకట్రావు సొంత నియోజకవర్గం కాకపోయినా, నామినేషన్ల దాఖలకు చివరి రెండురోజుల ముందే ఆయన పేరు ప్రకటించినా కళకళలాడిపోయారు. చీపురుపల్లిలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మూడుసార్లు మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాణయణ కుటుంబానికి ఈ ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురైంది. ఆయనతోపాటు గజపతి నగరంలో ఆయన సోదరుడు బొత్స అప్పలనాయుడు సైతం ఓటమి పాలయ్యారు. ఆయనపై తెలుగుదేశం అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ 25,301 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇక బొత్స సతీమణి ఝాన్సి అత్యంత ఘోరమైన ఓటమి చవిచూశారు. విశాఖ ఎంపీగా బరిలో దిగిన ఆమె తెలుగుదేశం అభ్యర్థి మతుకుమిల్లి శ్రీభరత్ చేతిలో ఏకంగా 5 లక్షల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈసారి ఎన్నికల్లో ఒకే కుటుంబం నుంచి ముగ్గురు పోటీలో చేసినా, ఏ ఒక్కరూ గెలుపొందక పోవడం విశేషం. తెలుగుదేశం సృష్టించిన పెను తుపాన్ తాకిడికి బొత్స కుటుంబం విలవిలలాడిపోయింది. నెల్లూరు జిల్లా రాజకీయాలను శాసించిన మేకపాటి కుటుంబం తెలుగుదేశం ప్రభంజనంలో కొట్టుకుపోయింది. ఆ కుటుంబం నుంచి రాజమోహన్‌రెడ్డి ఎన్నికలకు దూరంగా ఉన్నా, తమ్ముడు, కుమారుడు తరపున ప్రచారం చేశారు. అయినప్పటికీ ప్రజలు ఏమాత్రం విశ్వసించలేదు. ఉదయగిరిలో ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేశ్ చేతిలో 9,621 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అలాగే ఆత్మకూరులో రాజగోపాల్‌రెడ్డి కుమారుడు విక్రమ్‌రెడ్డి సైతం ఓడిపోయారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆనం రాంనారాయణరెడ్డి 7,576 ఓట్ల మెజార్టీతో విక్రమ్‌రెడ్డిపై గెలుపొందారు. గతంలో నెల్లూరు ఎంపీగా రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు నుంచి ఆయన కుమారుడు గౌతమ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేశారు. ఆయన గుండెపోటుతో మరణించడంతోనే మరో కుమారుడు విక్రమ్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. అలాగే రాజమోహన్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖరర్ రెడ్డి సైతం ఉదయగిరి నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈసారి వైసీపీ నుంచి సీటు రాదని తెలిసి ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. ఈ ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఇంతటి ఘనచరిత్ర ఉన్న మేకపాటి కుటుంబం సైతం ఈసారి ఎన్నికల్లో తుడిచి పెట్టుకు పోయింది.

## అరాచకత్వం... నియంతృత్వానికి గుణపాఠం

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు మాట్లాడారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఈ ఐదేళ్ల తరహా ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఐదేళ్లలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని చెప్పారు. సహజ సంపద విచ్చలవిడిగా దోచుకున్నారన్నారు. తాము మిగులు విద్యుత్ తీసుకొస్తే వైకాపా నాశనం చేసింది. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచేసి ప్రజలపై భారం మోపారని వివరించారు.వైకాపా పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ ఎలా ఇబ్బంది పడ్డాయో చూశాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలన్నదే మా ధ్యేయం. భావితరాల భవిష్యత్తు కోసం ముందుకెళ్లాం. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం. పార్టీలు కూడా సక్రమంగా పనిచేస్తే మళ్లీ ప్రజలు ఆదరిస్తారు. ఇంత చరిత్రాత్మకమైన ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. అమెరికాలో ఉండే వ్యక్తి కూడా తపనతో వచ్చి పనిచేశారు. పక్క రాష్ట్రాల్లో కూలీ పనులకు వెళ్లిన వ్యక్తులు కూడా వచ్చి ఓటు వేశారు. తెదేపా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నికలు ఇవి. ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు 1983లో 200 సీట్లు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. 45.60 శాతం తెదేపాకు, 39.37 శాతం వైకాపాకు వచ్చాయి. అవినీతి, అరాచకాలతో పనిచేసినందునే ఆ పార్టీకి ఇలాంటి గతి పట్టింది. మూడు పార్టీలు ఉమ్మడిగా కలసికట్టుగా పోరాడాయని అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న సంకల్పంతో పనిచేశారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదేళ్లు మా కార్యకర్తలు చాలా మంది ఇబ్బంది పడ్డారు. వారు కంటినిండా నిద్రపోలేదు. ప్రాణాలతో ఉండాలంటే జై జగన్ అనాలని హింసించారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ ప్రాణాలు వదిలిన పరిస్థితిని చూశాం. కార్యకర్తల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్యాన్ని కాపాడిరది. మీడియా కూడా ఐదేళ్లు అనేక

ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రజాస్వామ్యమే సిగ్గుతో తల దించుకునే ఘటనలు జరిగాయి. ఎవరినైనా.. ఏదైనా చేయొచ్చని దాడులు చేశారు. విశాఖపట్నం వెళ్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను వెనక్కి పంపించేశారు. కేసులు ఎందుకు పెట్టారని ఎవరైనా అడిగితే అరెస్ట్ చేశారు. మేం పాలకులం కాదు.. సేవకులమని పనిచేస్తాం. మా ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీల్లేదని పవన్ పట్టుబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన కృషి చేశారు. పవన్‌తో పాటు కూటమిలో భాజపా భాగస్వామ్యమైంది. ఎలాంటి పొరపాటు లేకుండా మేమంతా కలిసి పనిచేశాం. ఎన్డీయేలో భాగస్వాములుగా బాధ్యతతో ముందుకెళ్లాం. సమష్టి కృషితోనే అనూహ్య విజయం సాధించగలిగాం అని చంద్రబాబు చెప్పారు.

## పట్టపగలు దొరికిన దొంగ రేవంత్



(మొదటిపేజీ తరువాయి)

మెదక్ గురించి ఎందుకు. అని, హరీష్ రావు నాకు మద్దతు ఇచ్చారనీ తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో నీళ్ల మంత్రిగా ఉన్న హరీష్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేక పోయావు అని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాటలు వినడం లేదు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీష్ రావును సిద్దిపేటలో ఓడిరచేది బీజేపీనే. రఘునందన్ రావు జై తెలంగాణ అని రోడ్డు ఎక్కినోడు, ఉద్యమంలో పాల్గొన్నాడు. రఘునందన్ రావుపై మాట్లాడేటప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. ఎనిమిది చోట్ల విజయం సాధించిన కాంగ్రెస్ కు బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయ్యిందా. హరీష్ రావు నాకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలి. నీలం మధు హరీష్ రావు శిష్యుడు కాదా నీలం మధును బలిపశువును చేసింది రేవంత్ రెడ్డి కాదా, నీలం మధును హరీష్ రావు, రేవంత్ రెడ్డి కలిసి బకరాను చేశారు అని ఆయన అన్నారు. తెలంగాణ పౌరుషం ఉంటే 25 రోజుల్లో కేసీఆర్, హరీష్ రావును రేవంత్ రెడ్డి అరెస్ట్ చేయించాలని, రఘునందన్ రావు గురించి మాట్లాడే తప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలన్నారు రఘునందన్ రావు. రేవంత్ రెడ్డి కన్న రెండు ఆకులు ఎక్కువే చదివా అని ఆయన వ్యాఖ్యానించారు.


## చంద్రబాబు ప్రమాణానికి వెళ్తాను

**హైదరాబాద్ జూన్ 5(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వంతో సామరస్యంగానే ముందుకు వెళ్లి రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని చెప్పారు. ఈ విషయాన్ని గతంలో కూడా చెప్పానంటూ ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఏపీ ప్రత్యేక హోదా అనే అంశం చట్టబద్ధతతో కూడుకున్న హామీ అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు రాహుల్ గాంధీ కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. ఈ అంశంపై తమ పార్టీలో చర్చించిన తరువాత చంద్రబాబుతో మాట్లాడుతానంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఏపీలో త్వరలో జరగబోయే ప్రమాణస్వీకారోత్సవానికి చంద్రబాబు పిలిస్తే తప్పకుండా వెళ్తానంటూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇదిలా ఉంటే ఏపీలో ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ప్రతి విషయంలోనూ సామరస్యంగా ముందుకువెళ్తామంటూ సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, ఏపీలో మే 13న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. జూన్ 4న ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కూటమి అధిక సీట్లను కైవసం చేసుకుంది. ఇటు వైసీపీ కేవలం 11 సీట్లలో మాత్రమే గెలిచింది. కనీసం ప్రతిపక్ష హోదా వచ్చేందుకు కావాల్సిన సీట్లలో కూడా గెలవ లేకపోయింది. ఊహించని విధంగా కూటమి అధిక సీట్లు గెలుచుకుంది. దీంతో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటు ఎన్డీఏ కూటమిలో కూడా టీడీపీ, జనసేన పార్టీలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమిలో ఓ పదవిని కూడా ఆఫర్ చేయగా, చంద్రబాబు ఆలోచించి చెబుతానంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# చెల్లి కోసం రాయబరేలి ఖాళీ

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెరుగైన పనితీరు కనబరిచిన కాంగ్రెస్,అనేక చోట్ల అధికార భాజపాకు గట్టిపోటీ ఇచ్చింది. అగ్రనేత రాహుల్ గాంధీ.. వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల నుంచి 3లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆయన ఏదో ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి పరిమితమవుతారాలేక ఆపన్నహస్తం అందించిన వయనాడ్ నుంచే కొనసాగుతారా అనే విషయంపై ఆసక్తి నెలకొంది. వయనాడ్ లోక్‌సభ స్థానం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో వయనాడ్ జిల్లాలో రెండు ఎస్టీ రిజర్వుడ్ కాగా మలప్పురంలో ఒకటి ఎస్సీ రిజర్వుడ్ స్థానం ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా కూడా ఎక్కువే. కోజికోడ్ జిల్లాలో క్రైస్తవ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పంటలకు మద్దతు ధర, పంట నష్టం, గిరిజనుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఇక్కడ బలంగా ఉండటంతో పాటు జాతీయ స్థాయిలో విపక్ష కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రాహుల్ అయ్యే అవకాశాలున్నాయంటూ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేశాయి. చేసిన అభివృద్ధి, స్థానిక సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడం వంటివి ప్రస్తావించిన కాంగ్రెస్. కల్పెట్టాలో ఏప్రిల్ 3న రాహుల్ నిర్వహించిన రోడ్ షో ద్వారా దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. గతంలో మిత్రపక్షంగా ఉన్న ఐయూఎంఎల్ జెండాలను ప్రదర్శించడం ఇబ్బందికరంగా మారడంతో.. ఈసారి పార్టీ జెండాలను పక్కనపెట్టి రంగు రంగుల బెలూన్లను ప్రదర్శించి వివాదం లేకుండా చూసుకోవడం వంటివి కలిసొచ్చిన అంశంగా విశ్లేషకులు చెబుతున్నారు. భాజపా, వామపక్ష పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. సీపీఐ నుంచి అన్నీరాజా, భాజపా నుంచి ఆ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ పోటీలో కొనసాగారు. ఈ నియోజకవర్గం గురించి పట్టించుకోవడం లేదని రాహుల్ గాంధీపై ప్రత్యర్థులు విమర్శలు చేశారు. ఒకవేళ ఉత్తరాది నుంచి పోటీచేసి గెలిస్తే ఆయన రాయ్‌బరేలీకి వెళ్లిపోతారని కాషాయ పార్టీ ప్రచారం చేసింది. అయినప్పటికీ వయనాడ్ నుంచి రెండోసారి 3.64లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు. రాయ్‌బరేలీ గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు కంచుకోటగా కొనసాగుతోంది. 1951 నుంచి ఈ నియోజకవర్గంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఫిరోజ్ గాంధీ, సోనియాగాంధీ వంటి అగ్రనేతలు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడంతో బరిలో దిగిన రాహుల్, భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. రాహుల్ రాయ్‌బరేలీని వదులుకుంటే అక్కడ నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యూహంతోనే ఆమెను సార్వత్రిక ఎన్నికల్లో వేరే చోట నుంచి బరిలో దింపలేదనే వాదనా ఉంది. ఇదే విషయాన్ని ఎన్నికలకు ముందు పరోక్షంగా ప్రస్తావించిన ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రియాంక దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ మోదీ అసత్యాలను ఎండగడుతున్నందునే ప్రస్తుత ఎన్నికల్లో పోటీలో ఉంచలేదని అన్నారు. ఎక్కడ్కెనా ఉప ఎన్నిక ద్వారా ఆమె పార్లమెంటుకు వెళ్లవచ్చని జోస్యం చెప్పడం చూస్తుంటే, అది రాయ్‌బరేలీ కావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



## బిజెపి విజేతలను సన్మానించిన నత్తి




**మనోహరాబాద్, జూన్ 5 (నిఘా న్యూస్):** జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి, మెదక్ బిజెపి అభ్యర్థులైన ఈటెల రాజేందర్, మాధవనేని రఘునందన్ రావు బిజెపి తరపున నిలబడి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మనోహరాబాద్ మండలం కళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ మండల బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ వారి వారి స్వగృహాలలో కలిసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారితో కలిసి కాసేపు మర్యాదపూర్వకంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సన్మాన కార్యక్రమంలో చంద్రశేఖర్ ముదిరాజ్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో టిడిపి సంబరాలు



**రామంతపూర్, జూన్ 5 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ, ఘనవిజయం సాధించడంతో రామంతపూర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆభిమానులు టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో టిడిపి జాతీయ అధ్యక్షులు ప్రధాన పాత్ర పోషించడం పట్ల వారు వర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రివర్గంలో ఐదు మంత్రి పదవులు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తారని చంద్రబాబు ప్రకటించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుర్రమహేందర్ ముది రాజ్ గోపాల్, నడిగొట్టి చంద్రం, అజస్, కొట్టాల బాల్ రాజ్, బుర్ర నరసింహ లక్ష్మణ్, రమేష్, శివ, చందర్ నాయుడు, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని ఆదరించిన ప్రజలు

### మాజీ సర్పంచ్ చిలకమూడి విశ్వేశ్వరరావు



**కోదాడ, జూన్ 5 (నిఘా న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో నల్లగొండ లోక్ సభ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 275 ఓట్ల అందించిన అమీనాబాద్ గ్రామ ప్రజలను మరులేమని మాజీ సర్పంచ్ చిలకమూడి విశ్వేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బలంగా ఉన్నరెండు పార్టీలకంటే గ్రామంలో లేని కొత్తగా ఏర్పాటు చేసుకున్న బిజెపి రెండో స్థానంలో నిలపడం విశేషం అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రెండుపార్టీలకు వచ్చిన ఓట్లు సగానికి సగం తగ్గడం బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఇది ఒక చంపపెట్టుగా ఉందన్నారు. ఎన్నికలు ఏవైనా ఎదుర్కొని గ్రామ ప్రజలఅండదండలతో ప్రతి ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేస్తామని తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో అనుక్షణం నావెంట తిరిగి బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు,నాప్రాణ సామానులైన పార్టీ అభిమణులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## ఈటలను సన్మానించిన ఓరుగంటి



**మేడ్చల్, జూన్ 5 (నిఘా న్యూస్):** లోకసభ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానమునుండి పోటీచేసి భారీ ఆధిక్యత సాధించి గెలిచిన బిజెపి సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ ను షామిర్పేట్ లోని తన నివాసంలో కలిసి ఓరుగంటి వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో, తెలంగాణ అభివృద్ధిలో ఎనలేని కృషిచేసిన ఈటల రాజేందర్ ను అన్ని వర్గాల, ప్రాంతాల ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకున్నారని అన్నారు. ఈటల రాజేందర్ ప్రజలందరికీ అందుబాటులో ఉండి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయం చేసే వ్యక్తి అని ఇలాంటి నాయకులు లోకసభలో ఉండడంవలన ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో రాష్ట్రం, దేశం అభివృద్ధి చెంది సుభిక్షంగా తయారవుతుందని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ఈటల రాజేందర్ గెలుపు కోసం గత మూడు నెలలు విశేషకృషి చేసిన బిజెపి కేంద్ర , రాష్ట్ర అధిష్ఠానంకు, మల్కాజిగిరి పార్లమెంట్, జిల్లా నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు, మద్దత్తుదారులకు, అన్ని గేటెడ్ కమ్యూనిటీల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## పిడుగు పడి పశువు మృతి



**తూప్రాన్, జూన్ 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని నర్సంపల్లి గ్రామ పరిధిలోని రెడ్యానాయక్ తండా లో బుధవారం సాయంత్రం చెదురు మదురు గాలులతో కూడిన వర్షం రావడం జరిగింది. ఇట్టి సమయంలో ఉరుము లు మెరుపులు రావడంతో పిడుగు పడి పాడి పశువు మృతి వాత పడింది.

# అసమానతలపై అలుపెరుగని పోరాటం

## డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



**దేవన్నపేట, జూన్ 5 (నిఘా న్యూస్):** పీడిత అణగారిన మహిళా వర్గాల పక్షాన గత రెండు దశాబ్దాలుగా పోరాడుతూ సమాజంలో పోరాడే గొంతుకగా దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ నిలిచారని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామానికి చెందిన చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితుడైన సందర్భంగా దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మహనీయుల బాటలో పయనించాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం చుంచు నరేష్ మాట్లాడుతూ అసమానతలపై ఊరు– వాడకు ఉద్యమ వంతెన కట్టి రెండు దశాబ్దాలుగా అలుపెరుగని పోరు సాగిస్తున్న గొప్ప నాయకుడు చుంచు రాజేందర్ అని కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడంతో చుంచు రాజేందర్ పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు పీడిత వర్గాల తరఫున పోరాడుతానని స్పష్టం చేశారు. మహనీయులు అందించిన ఉద్యమ స్ఫూర్తితో, భారత రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చుంచు రవి, బిఆర్ఎస్ నాయకులు చుంచు సుందర్,ఇసంపల్లి కిరణ్,నందిపాక ఇస్తారి,డిబిఎఫ్ నాయకులు చుంచు ప్రశాంత్,క్రాంతి, సూదనబోయిన ప్రశాంత్ అరవింద్, నందిపాక రమేష్, సిలువేరు రమేష్, చుంచు రాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి విజయానికి కృషి



## శ్రీనివాసరావుకు చిరు సత్కారం

**రాజమండ్రి, జూన్ 5 (నిఘా న్యూస్):** ఇటీవల కాలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రంపచోడవరం నియోజక వర్గంలో తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతాపార్టీ ఉమ్మడి అభ్యర్థిగా మిరియాల శిరీష దేవి గెలుపునకు కృషి చేసిన వ్యక్తి విశ్వ హిందూధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అని టిడిపి సీనియర్ నాయకులు తైలం గంగాధర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మండల వ్యాప్తంగా,విస్తృత ప్రచారం నిర్వహించి అక్కడ ప్రజలు అందరిలో చైతన్యం కలిగించి కూటమి అభ్యర్థి మిరియాల శిరీషా దేవి విజయానికి కృషి చేసిన విశ్వ హిందూధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుని కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించడం జరిగిందనన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వల్లూరి జగన్నాధరావు శర్మ,దేవిపట్నం టిడిపి మండల నాయకులు గోళ్ళ చంటి బాబు, కీర్తి గంగరాజు,చవలం. శివరామకృష్ణ, పల్లపాటి నాగేశ్వర రావు,నండూరి దుర్గ, కురసం వెంకన్న దొర,దేవిపట్నం మండల బిజెపి అధ్యక్షులు కారం రామన్న దొర,మండల ప్రధాన కార్యదర్శి కుంద్ర సాయి రామ్ రెడ్డి,జనసేన మండల అధ్యక్షులు సారపు వెంకట రాయుడు,నాయకులు కురసం వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో కూటమి నేతల సంబరాలు



**గోకవరం, జూన్ 5 (నిఘా న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ భారీ మెజారిటీతో గెలుపొందడం, అదేవిధంగా రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కూటమి అధికారం చేజిక్కించు కోవడంతో కూటమి నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. గోకవరంలో తెదేపా నాయకులు బత్తుల సత్తిబాబు ఇంటి వద్ద కేకులు కట్ చేసి, స్వీట్లు పంచి,భారీ బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మంగరౌతు రామకృష్ణ, దాసరి తమ్మన్న దొర,గాజంగం సత్తిబాబు, బత్తుల సత్తిబాబు, పాలూరి బోసి బాబు,మట్ట మంగరాజు, ఈది అశోక్, రాయవరపు శ్రీను, ఇనకోటి బాపన్నదొర కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయంలో భాగస్వామ్యమైన ప్రతీ ఒక్కరికి ఈ విజయం అంకితమని జగ్గంపేట నియోజకవర్గం జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్,మోడీ ముగ్గురు కలయికతో రాష్ట్రం డబల్ ఇంజన్‌సర్కార్‌తో అభివృద్ధి సాధిస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరు రాష్ట్ర ప్రజలు అసహ్యించుకున్నారని, మనం ఏ విధంగా పరిపాలన చేయకూడదో వారి నుండి మనం పాఠాలు నేర్చుకోవాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిని గెంటేసిన పాఠశాల యజమాని

- డాక్స్ గ్లోబల్ హై స్కూల్ యజమాని ఇంటి ముందు కన్నతల్లి ధర్నా
- పోలీసుల జోక్యంతో ధర్నా విరమించిన తల్లి



**చిలుకానగర్, జూన్ 5 (నిఘా న్యూస్):** నవమాసాలు మోసి కని పెంచి, కన్న కొడుకు బాగు కోసం ఆస్తి సంపాదిస్తే, ఆస్తిని బలవంతంగా లక్కోవడమే కాకుండా తల్లిని ఇంటి నుండి గెంటేసిన సంఘటన చిలకానగర్ లో చోటు చేసుకుంది. చిలకానగర్ లో నివాసముంటున్న వంగరి రమాదేవికి ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.1997 లో భర్త సుదర్శన్ చనిపోయారు. ముగ్గురు కూతుళ్లు, కుమారుని పెళ్ళిళ్ళు జరిగాయి. కొడుకు శివశంకర్ కోసం, భారీ ఆస్తిని రమాదేవి కూడబెట్టింది. కొడుకు శివ శంకర్ కోడలు, లావణ్య లు డాక్స్ గ్లోబల్ హై స్కూల్ ని సొంతంగా నడిస్తున్నారు. కొడుకు శివశంకర్ రమాదేవి ఆస్తిని బలవంతంగా తన పేరుపై రాయించుకున్నాడని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది. సొంత సోదరిలను సైతం పుట్టింటికి రాకుండా శివశంకర్ చేశాడని తల్లి ఆరోపిస్తుంది. వృద్యాప్యంలో ఉన్న రమా దేవిని ఇంటి నుండి బయటకు పంపించేశాడు.. ధిక్కుదోచని స్థితిలో ఉన్న రమాదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ కి వెళ్లి ఉంది. కుమారుడు బాగోగులు చూసుకోక, ఆరోగ్యం బాగోలేక ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉంటున్న రమా దేవి ని ముగ్గురు కూతుళ్లు తమ ఇంటికి తీసుకెళ్లారు.చిలుకా నగర్ లో శివశంకర్ ఇంటి ముందు ఆర్డీవో ఆర్డర్ కాపీతో, మహిళ మండలి సభ్యులతో కలిసి న్యాయం చేయాలని రమాదేవి నిరసనకు దిగింది. తల్లిని చూడని శివ శంకర్ హై స్కూల్ నడిపిస్తూ విద్యార్థులకు ఎలాంటి పాఠాలు చెప్తారు అని సొంత సోదరిలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తన ఇంట్లో తాను ఉంటానని అవేదన వ్యక్తం చేస్తూ కూతుళ్లు, మహిళ మండలి సభ్యులతో నిరసన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చట్టం ప్రకారం శివ శంకర్ పై చర్యలు చేపడతామని ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి తెలిపారు.శివ శంకర్ కు రమాదేవి గిఫ్ట్ డిడి ఇచ్చిందని తరువాత గిఫ్ట్ డిడి క్యాన్సల్ చేసుకుందని పొజిషన్ ఇవ్వలేదని తన ఇంటి తాళాలు పగలగొట్టారని తల్లి పై మహిళా మండలి సభ్యులపై ఫిర్యాదు చేశారు. ఇరువైపులా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఉప్పల్ పోలీసులు తెలిపారు.

## చెత్తను తొలగించి ఫెన్సింగ్ వేయండి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**ఉప్పల్, జూన్ 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ భరత్ నగర్ లోని కల్లు కాంపౌండ్ ఎదురుగా ఉన్న కాళీస్థలంలో చెత్త తొలగించి స్థలానికి ఫెన్సింగ్ వేయించాలని స్థానికులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తగుచర్యలు తీసుకుంటా మన్నారు. చెత్తను రొడ్లపై వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు ,ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని అయన అధికారులను అదేశించారు. సుమారు వంద గజాల స్థలం వుందని ఇందులో ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానికులు సుచించారు. కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలని స్థానికులు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డికి విన్నవించటంతో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్ పిల్లి నాగరాజు నిరంజన్ చారి మేకల సర్వ రెడ్డి, సుక్క కిరణ్ రంగా భాస్కర్ గౌడ్ కిషోర్ తదితరులు పాల్గోన్నారు.

## చిలుకా నగర్ లో బిజెపి నేతల సంబరాలు



**చిలుకానగర్, జూన్ 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ఎంపీగా ఈటల గెలుపుతోపాటు దేశంలో బీజేపీ భారీ మెజారిటీ సీట్లలో గెలిచి మూడవసారి హాట్రిక్ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా చిలుకా నగర్ లో బిజేపీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంచర్ల భరత్ రెడ్డి,గొనె శ్రీకాంత్,రాజేష్,రామరాజు యాదవ్,కొండల్ రావు,గొనె అంజయ్య, స్వామి యాదవ్,సతీష్ యాదవ్,విఠల్ అరవింద్ రెడ్డి,వంశీ,పుప్పాల వెంకటేష్ దూత సాయి,అశోక్ కుమార్, వివిధ మోర్చా అధ్యక్షులు మహిళ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

### నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను



**నాగార్జునసాగర్, జూన్ 5 (నిఘా న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని నందికొండ మున్సిపాలిటీ కమిస్నర్ దండు శ్రీను అన్నారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ అన్నపూర్ణ, మూడవ వార్డు కౌన్సిలర్ ప్రత్యేక సలహాదారుడు రమావత్ మోహన్ నాయక్,మంగతా నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యంతో పర్యావరణం కలుషిత మవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు ఆధికారులు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన చిన్నారులు



**ఖమ్మం టౌన్, జూన్ 5 (నిఘా న్యూస్):** సమస్త జీవావలి తమ మనుగడతో పాటు జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండ వాటిని సంరక్షణ భాధ్యత కూడా తీసుకున్నప్పుడే పర్యావరణ రక్షించబడుతుందని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్ తెలిపారు. బుధవారం పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్లో కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలిసి నడక సాదకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద వెంకటేశ్వర్లు, తోటపల్లి కాశ్మీ, వెంకట్, సుదర్శన్ గ్రానైట్ భాస్కర్, మార్కెట్ రవి, హరిబాబు, శేఖర్, రమేష్, భాస్కర్ రెడ్డి,కృష్ణయ్య, కరాటే మాస్టర్స్ బాబు, పాషా షేక్ .షాకీరా, డి.ఝాన్సీ, కె.అశ్వీత, యు.రామకృష్ణ,కె.హర్ష, డి.సంగీతా వి.రుషీకా, పి.సత్యకావలి,యం.వాహిణి వాసిని,యం. నిహారిక, యస్.డి.అలీషా, యస్.డి.అలీనా, యస్.డి.అలీఫా వి.అర్పిత, వి.అక్షిత, ఆర్.ప్రసన్న, ఆర్.వరుణ్, పి.యుగేందర్ తదితరులు ఉన్నారు.



లాల లజపత్ రాయ్ శక్తి కేంద్రం ఇన్చార్జి జిల్లా అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ ఆద్వర్యంలో కార్యకర్తలు బీజేపీ చేవెళ్ళ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. శక్తి కేంద్రం లో గల మూడు బూత్ లలో బీజేపీ 1410 ఓట్లు లీడ్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని కార్యకర్తలకు, ఓటర్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో దుర్గ ప్రసాద్ రంధీర్ సింగ్ చరణ్ ప్రసాద్ రామమూర్తి లక్ష్మీనారాయణ సుందర్ అంకుర్ తదితరులు పాల్గొన్నారు.

*-అత్తాపూర్, జూన్ 5 (నిఘా న్యూస్):*

## వర్షాకాలం ఇబ్బందులను పరిష్కరించండి

### తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయండి

### పిఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి



**మేడిపల్లి, జూన్ 5 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పీర్జాదిగూడ కమాన్ నుండి పర్వతాపురం వరకు ఆగిపోయిన రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని పిఎంసి కమిషనర్ త్రిలేశ్వరరావుతో, సంబంధించిన అధికారులతో మాట్లాడి అదేవిధంగా హెచ్ఎండిఏ అధికారులతో, విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి రానున్నది వర్షాకాలం కావున ప్రజలకు ఇబ్బంది జరగకుండా చూడాలని కోరారు. ఆగిపోయిన రోడ్లను పరిశీలించి తక్షణమే రోడ్డు పనులు మొదలు పెట్టాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వంగూరి పరమేష్, మోహన్ కుమార్, కొల్తూరి కుమార్, రవి యాదవ్, ప్రభంజన్, విక్రమ్ గౌడ్, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో బిజెపి విజయోత్సవ ర్యాలీ

### రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తాం

### మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్



**తూప్రాన్, జూన్ 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో రఘునందన్ రావు భారీ మెజారిటీతో విజయం సాధించారు. మోడీ మూడోసారి ప్రధాని కావాలని యువత విద్యార్థులు బిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావు వల్ల గెలిపించారు. ఈసందర్భంగా బుధవారం తూప్రాన్ లో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ యువజన విభాగం అధ్యక్షులు చిన్నలింగ్ కార్తీక్ గౌడ్, మున్సిపల్ నాయకులు పోతురాజు శరత్, పోతురాజు నాగరాజు గట్టు అమర్, నరసింహారెడ్డి మధుసూదన్ మన్నే సాయి, ముదిరాజ్, సిద్ధిరాములు యాదవ్, మహేష్ గౌడ్, కార్తీక్ గౌడ్ రవి గౌడ్, పృథ్వి గౌడ్, రామునిగారి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో గంటా కృతజ్ఞతా సభ



**భీమిలి, జూన్ 5 (నిఘా న్యూస్):** టీడీపీ విజయం సాధించిన రికార్డును పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి పంచుకోవడం ఆనందంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. విజయాన్ని అందించిన భీమిలి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. భీమిలి టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సభలో ఆయన మాట్లాడుతూ టిడిపిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఏడుసార్లు, ధూళిపాళ్ల నరేంద్ర ఆరు సార్లు గెలిచిన ప్పటికి మధ్యలో ఓటమి ఎదుర్కొని నిలబడ్డారని తెలిపారు.

## అరకులో పర్యావరణ దినోత్సవం



**అరకు, జూన్ 5 (నిఘా న్యూస్):** అల్లూరు జిల్లా గరివిడిలో స్థానిక పశు వైద్య కళాశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం కళాశాల అసోసియేట్ శ్రీను నిర్వహించారు. వారు మాట్లాడుతూ భూమి పనులు పునరుద్ధరణ ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి కోసం పర్యావరణాన్ని కాపాడాల్సిన అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ఆఫీసర్లు ప్రకాష్ కుమార్, అంబేద్కర్, మస్తాన్ బి కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సమీక్ష

**ఖమ్మం, జూన్ 5 (నిఘా న్యూస్):** జూన్ 9న నిర్వహించు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రూప్-1 పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9న ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయన్నారు. గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే అంచనా వేసి వాటిని పరిష్కరించాలని, జిల్లాలో జూన్ 9న జరుగనున్న గ్రూప్- 1 ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 18 వేల 403 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల కంటే ఒకరోజు ముందు రూట్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాల తరలింపు రూట్ లను తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షీట్ పై ముందు గానే అభ్యర్థి వివరాలు ప్రింట్ అయి వస్తాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకే అందించేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలో, అదే విధంగా భవనం వద్ద ఐడెంటిటీ అధికారులను నియమించాలని, ప్రతి అభ్యర్థిని పూర్తి స్థాయిలో చెక్ చేయాలని,



మహిళలను పరిశీలించేందుకు మహిళా సిబ్బంది, ప్రత్యేక కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేకపోతే గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి పూర్వపు విద్యాసంస్థచే ధ్రువీకరించిన లేటెస్ట్ ఫోటో అతికించి, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి సెల్ ఫోన్ అనుమతి ఉండదని, అభ్యర్థులు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని రావడానికి వీలులేదని, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందికి సైతం సెల్ ఫోన్ అనుమతి ఉండదని, ప్రతి పరీక్షా కేంద్రం ప్రాంగణంలో సెల్ ఫోన్ డిపాజిట్ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి, పరీక్ష నిర్వహణ సిబ్బంది, అభ్యర్థుల ఫోన్ లు భద్రపరచాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బయో మెట్రిక్ అటెండెన్స్ కోసం ప్రత్యేక ఇన్విజిలేటర్ లను నియమించాలని, ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి, పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9 గంటల కల్లా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 10గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని ఆయన అన్నారు. అభ్యర్థులు షూస్ వేసుకొని పరీక్షకు రావద్దని, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గేట్ మూసివుంటుందని, పరీక్ష ముగింపు సమయం తర్వాత అభ్యర్థులను వెళ్లుటకు అనుమతిస్తారని ఆయన తెలిపారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. పరీక్ష ప్రారంభ సమయంలో లాంగ్ బెల్, ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఒంటి గంటకు పరీక్ష ముగుస్తుందని, పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు తప్పని సరిగా వెనక్కి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని, ప్రతి హాల్, ప్రాంగణం పూర్తిగా తనిఖీ చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రూప్-1 పరీక్షలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, చిన్న పొరపాటు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు సజావుగా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జాన్ బాబు ఎస్బీఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని గెలిపించిన నేతలకు సన్మానం



**కోరుట్ల, జూన్ 5 (నిఘా న్యూస్):** భారత దేశ వ్యాప్తంగా జరిగిన లోక్ సభ ఎలక్షన్ లో నిజామాబాదు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కీ కోరుట్ల పట్టణంలో ఐదు వేల ఓట్లు నియోజకవర్గంలో ముప్పై వేల ఓట్ల మెజారిటీ అందించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ ఈ విజయం వెనుక ప్రతి బీజేపీ కార్యకర్త తమ అకుంఠిత శ్రమ, కష్టం ఉందని ఎర్రటి మండు టెండలను సైతం లెక్క చేయకుండా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ తీరును అయన కొనియడారు.కోరుట్ల నియోజకవర్గము నుండి బీజేపీ ఓటు బ్యాంకు తో%శీ%భై వేల మార్కును దాటించి,కోరుట్ల పట్టణంలో ఐదు వేల పై చిలుకు మెజారిటీ సాధించిన ప్రతి బూత్ అధ్యక్షుడికి,శక్తి కేంద్ర ఇంచార్జ్ లకు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ఫుల్ టైమర్గా పార్టీకి సమయం కేటాయించి కష్టపడిన రాగుల రాజుని శాలువాతో సన్మానించార. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్,జిల్లా నాయకులు ఇందూరి తిరుమలవాసు, జక్కుల జగదీశ్వర్,కస్తూరి లక్ష్మి నారాయణ తులసి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్,గుడ్డెటి రాజేందర్,కంటం ఉదయ్,పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు ఏళ్ళల నారాయణ రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్,బూత్ అధ్యక్షులు పత్తి సురేష్,దుర్గ ప్రసాద్,త్రైదల ప్రశాంత్,ఎంఎస్ అక్మల్,చిట్యాల రాజేందర్,వాసం లోకేష్, గుండేటి శివ,కొండ నవీన్,మూల్కా మణిరాజ్,నరేష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాయకల్ప అవార్డుకు అమీర్పేట ప్రభుత్వ ఆసుపత్రి ఎంపిక




### అంకితభావంతో విధులు.. అనతి కాలంలోనే లక్ష్య చేధన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దశరథ్

**హైదరాబాద్, జూన్ 5 (నిఘా న్యూస్):** ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అహర్నిశలు కృషి చేస్తూ ఉండడం. దీంతోపాటు ఆసుపత్రి నిర్వహణ, ఆసుపత్రి పరిశుభ్రత, ఆసుపత్రి వాతావరణం ఆహ్లాదకరంగా ఉండే విధంగా కృషి చేస్తూ ఉండడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్ సేవలను గుర్తించిన వైద్య శాఖ ఉన్నత అధికారులు ఆసుపత్రికి వివిధ అవార్డులను అందించారు. హైదరాబాద్ నగరంలోని అమీర్ పేట్ లోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అనుసరించి, ఆసుపత్రి నిర్వహణ, ఆసుపత్రి పరిశుభ్రత, ప్రతిదీ జాతీయ నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా లేరా అని క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రిలో ప్రజలకు అన్ని విధాలా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చెంది, 2021, 2022 సంవత్సరానికి గాను కాయకల్ప అవార్డుకు ఎంపిక చేసి, ఆసుపత్రి అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా 2023, 2024 సంవత్సరానికి గాను అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి రెండవసారి కాయకల్ప అవార్డుకు ఎంపిక కావడం విశేషం. చిన్నపిల్లల వైద్య విభాగంలో చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని గుర్తించిన జాతీయ నాణ్యత ప్రమాణ బృందం సభ్యులు 2023, 2024 సంవత్సరానికి గాను ముస్కాన్ కు కు ఎంపిక కావడం సంతోషకరమైన విషయం. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్ మాట్లాడుతూ జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఆరా తీయడం జరిగిందని తెలిపారు. బయటి రోగుల (ఓపి) చికిత్స విభాగంలో అందిస్తున్న వైద్య సేవలు, భర్తీ రోగుల చికిత్స విభాగంలో భర్తీ అయిన రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, ల్యాబ్ విభాగం సేవలు, ఔషధాలు భద్రపరచు గది, ఔషధాల నిర్వహణ చిన్న పిల్లల వైద్య విభాగంలో చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలు, ఆసుపత్రి పరిశుభ్రత, ఆసుపత్రి వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడం ఆసుపత్రి డాక్టర్ల, వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం. ఇలా ప్రతి విషయాన్ని వారు పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. తదితర వైద్య సంబంధిత అంశాలను అనుసరించి జాతీయ నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఆసుపత్రికి అవార్డులు రావడానికి, జాతీయ గుర్తింపు పొందడానికి కారణం తనతోపాటు వైద్య నిపుణులు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఉండి, కార్యచరణను సమయానుసారంగా అమలు చేస్తుండడంతో ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చిందని వైద్య నిపుణులకు ఆసుపత్రి డాక్టర్లకు వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## పోరాట యోధుల.. స్పూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- రాష్ట్ర చిహ్నంపై తహసిల్దార్ కు వినతిపత్రం
- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లా నరేష్



**చిగురుమామిడి, జూన్ 5 (నిఘా న్యూస్):** పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లా నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ నమూనా చిత్రం ప్రతిపాదన చేస్తూ బుధవారం చిగురుమామిడి డిప్యూటీ తహసీల్దార్ పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఉస్మానియా యూనివర్సిటీ, సర్వాయి పాపన్న గౌడ్, పండగ సాయన్న,సమ్మక్క సారలక్క ల చిత్రాలను రాష్ట్ర ప్రభుత్వ లోగోలో ఉంచాలని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల పోరాటయోధుల స్ఫూర్తిని చాటేలా రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించాలని దానికి విరుద్ధంగా రూపొందిస్తే ఊరుకునేది లేదన్నారు. వారి పోరాట స్ఫూర్తి తెలంగాణ భావితరాలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. నమూనా చిత్రాన్ని ఆమోదించేంత వరకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ సభ్యులు జిల్లాల నవీన్, సురేష్, రాజ్ కుమార్ గణేష్ పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో పాడే మోస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ దృశ్యం

### పాడె మోసిన ముధోల్ ఎమ్మెల్యే



**లోకేశ్వరం, జూన్ 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రానికి చెందిన బీజేపీ కార్యకర్త రాజశేఖర్ తండ్రి మాజీ సర్పంచ్ భూమన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అంతక్రియల్లో పాల్గొన్నారు. పార్థివ దేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి పాడే మోశారు. పార్టీ పరంగా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ





గంభీరావుపేట, జూన్ 5 (నిఘా న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం లింగన్నపేట సెక్టార్ లోని 24 అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముచ్చర్ల గ్రామంలో సూపర్వైజర్ పద్మజ పాల్గొని పర్యావరణం దినోత్సవ సందర్భంగా పర్యావరణంపై తల్లులకు చిన్నారులకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, గాలి నీరు ఆకాశం అగ్ని భూమి పంచభూతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మొక్కల ద్వారానే మనకు ప్రాణవాయువు ఆహారం లభిస్తుందని మొక్కలు పెంచడం వలన కాలుష్య నివారణ జరిగి పర్యావరణం సురక్షితంగా ఉంటుందని సూచించారు. ప్లాస్టిక్ భూమిలో వేయడం వలన భూమి కలషిత మవుతుందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు వాడటం వలన పర్యావరణం కలుషితమై క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుకన్య లక్ష్మి లలిత లతో పాటు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి కిందపడిన గౌడన్న



**వలిగొండ, జూన్ 5 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామంలో జువ్వగాని కిష్టయ్య (50) సంవత్సరాలు బుధవారం తాటి చెట్టుపై నుండి కింద పడి తీవ్ర గాయా లయ్యాయి వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భువనగిరికి తరలించడం జరిగింది. వారికి ప్రభుత్వ పరంగా రావలసిన ఎక్స్గ్రేషియా మంజూరు చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి పలుసం స్వామి రెడ్ల రేపాక గ్రామ అధ్యక్షుడు జువ్వగాని స్వామి ఎక్సైజ్ అధికారులను కోరారు.

# జర్నలిస్ట్ సైమన్ కు నాణ్యమైన వైద్యం అందించండి

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, జూన్ 5 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో వైద్య సేవలు పొందుతున్న బషీరాబాద్ మండల జర్నలిస్ట్ సైమన్ కు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి డాక్టర్లకు సూచించారు. అనారోగ్యంతో వైద్యం పొందుతున్న జర్నలిస్ట్ సైమన్ కు నాణ్యమైన వైద్య సేవలు అందేటట్లు చూడాలని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి కి కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న ఆసుపత్రికి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తో సందర్శించి డాక్టర్లతో మాట్లాడి జర్నలిస్ట్ సైమన్‌కు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. అదేవిధంగా ఆర్థిక సహాయం అందించారు. జర్నలిస్ట్ సైమన్ ఆరోగ్యం మెరుగుపడుతుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజురయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వడ్డే హనుమంతు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జడ్జి వెంకట సచిన్



**ధర్మపురి, జూన్ 5 (నిఘా న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ధర్మారం మండలం నంది మేడారం కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎన్.వెంకట్ సచిన్ రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ...ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పెరిగి పెద్ద అయ్యే అంతవరకు రక్షించడం మన యొక్క బాధ్యత తీసుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించి కాపాడే బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు.చెట్ల ద్వారా ఆక్సిజన్ లభిస్తుందని మానవులకు ఆక్సిజన్ ఎంతో అవసరమని తెలిపారు.ప్రతి ఒక్కరు వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పెంచాలని కోరారు.భవిష్యత్తు తరానికి ఆక్సిజన్ అందజేయడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం,వైస్ ప్రెసిడెంట్ బోట్ల లక్ష్మినర్సయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమారపు సంపత్ కుమార్, లైబ్రరీ సెక్రెటరీ పురాణం సందీప్ కుమారు న్యాయవాది ఎన్. రజిత క్లార్క్ రమణ కోర్టు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

# దేశరాజ్ పల్లిలో ప్రపంచ పర్యావరణ వేడుకలు



**రామడుగు, జూన్ 5 (నిఘా న్యూస్):** రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామములో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవక్రాంతి ఉత్పత్తి దారుల సంస్థ బీసీఐ భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాయుకాలుష్యం, ప్లాస్టిక్ కాలుష్యం, అక్రమ వన్యప్రాణుల వ్యాపారం ఆహార భద్రత వంటి పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసిఐ ప్రతినిధులు మాధవి, వనిత, సాయి, రమేష్, గ్రామకార్యదర్శి సతీష్, రైతులు, మహిళ సంఘం ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం అలవాటుగా మారాలి

- మూడు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ
- గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 5 (నిఘా న్యూస్):** పంచ భూతాలను పరిరక్షించినప్పుడే మానవ మనుగడ సాధ్యం అని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాలుగా గాంధీ సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలో గాంధీయన్ బిఈడి కాలేజీలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేందర్ రెడ్డి, ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్య నారాయణలు విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అడవుల నరికేయడం, మొక్కుబడిగా మొక్కలు నాటడం, సంవత్సరానికి ఒక రోజు ఉపన్యాసమివ్వడం, ఇలా కాకుండా ప్రతి ఒక్కరు ప్రతి సందర్భంలోనూ మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలన్నారు. మనిషి మనుగడ కోసం సమస్త జీవకోటికి హాని కలిగించకుండా మొక్కలు నాటడం స్వయం పర్యవేక్షణలో సంరక్షించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరిస్తేనే పర్యావరణం రక్షించబడి శీతోష్ణస్థితి సమతుల్యంగా ఉంటుందని అన్నారు. గాంధీ సంస్థల ఆధ్వర్యంలో రెండు వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ మాట్లాడుతూ జల సంరక్షణకు ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ఓ పన్నెండు మొక్కలు తప్పకుండా నాటి సంరక్షించుకోవడం అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ఎన్జీఓస్ స్టేట్ కన్వీనర్ పర్యావరణమిత్ర డాక్టర్ టి సురేందర్, గాంధీయన్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కృష్ణయ్య, డాక్టర్ వై.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీలను మోసం చేసిన మాన్ భూమ్ కన్స్ట్రక్షన్






## పని చేయించుకుని డబ్బులు ఇవ్వనందుకు సైట్ ముందు ధర్నా

**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నిఘా న్యూస్):** పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాల నుండి గాజుల రామారం ప్రాంతానికి వలస వచ్చి పనిచేస్తున్న ఓ కాంట్రాక్టర్ తో పాటు పలువురు కార్మికుల లను మాన్ భూమ్ నిర్మాణ సంస్థ మోసం చేసిందని ట్రేడ్ యూనియన్ నాయకులు బాధితులు ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ కైలాష్ హిల్స్ కాలనిలో పరికి చెరువును అనుకుని నిర్మితమవుతున్న మాన్ భూమ్ కన్స్ట్రక్షన్ వారు గత కొన్ని నెలలుగా కార్మికులను కాంట్రాక్టర్ తో పనిచేయించుకుని వారికీ రావాల్సిన 57 లక్షల పని డబ్బులు ఇవ్వక పోవడమే కాకుండా అందులో ఉన్న రెండు కోట్ల నిర్మాణ సెంట్రింగ్ సామాగ్రినీ కూడా బాధిత కాంట్రాక్టర్ కు ఇవ్వకుండా మొండి వైఖరి చూపుతున్నారని బాధితుడు టి ఆర్ యాదవ్ తన కార్మికులతో కలిసి సోమవారం తెలంగాణ రాష్ట్ర భవన ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీని సంప్రదించారు. ఇదే విషయమాపై బుధవారం మాన్ భూమ్ యాజమాన్యంతో కార్మికులతో కలిసి చర్చించేదుకు వస్తే బయటకు పంపి గేటువేసి సమాధానం చెప్పకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా కార్మికులకు,కాంట్రాక్టర్ కు న్యాయం జరగే వరకు తమ పోరాటం ఆపామంటూ బుధవారం మాన్ భూమ్ కన్స్ట్రక్షన్ సైట్ ముందు టెంట్ వేసి బైటయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఈ. చిన్నరావు, ప్రధాన కార్యదర్శి భద్రగామ ఆంజనేయులు రాష్ట్ర సహాయ కార్యదర్శి డానియాల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎన్.మధు సుధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి టి.నగేష్ రేడ్డి కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పి.సంపత్ రెడ్డి భాధిత కాంట్రాక్టర్ టి.ఆర్ యాదవ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎంల భద్రతపై కలెక్టర్ దృష్టి



**ఖమ్మం, జూన్ 5 (నిఘా న్యూస్):** ఇవిఎం ల భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ గోడౌన్ లో లోకసభ సాధారణ ఎన్నికల ఇవిఎం లను,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి గదులకు సీళ్ళు వేశారు. ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల్లో వినియోగించిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఆయా గదుల్లో భద్రపరచారు. వివిప్యాట్లను మొదటి అంతస్థులోని హాల్లో సెగ్మెంట్ల వారిగా భద్రపర్చారు. రిటర్నింగ్ అధికారి,సహాయ రిటర్నింగ్ అధికారులు, సెగ్మెంట్ తహశీల్దార్లు ఇవిఎం యంత్రాలను లెక్కపెట్టి సరిచూసుకొన్నారు. అనంతరం జిల్లా కోశాగార స్ట్రాంగ్ రూంలో భద్రపరచిన స్టాట్యూటరీ కవర్లు, వివిప్యాట్ స్లిప్పులు, ఇవిఎం పేపర్లు, 17-సి, పీవో డైరీ తదితర పత్రాల భద్రతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సిహెచ్. స్వామి, రాంప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి తుళ్ళూరి బ్రహ్మయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. నాగరాజు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, స్వతంత్ర్య అభ్యర్థులు టి. సోగ్రామ్ నాయక్,బి.సునీల్ నాయక్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘాలకు విద్యార్థుల యూనిఫామ్ లు

### జిల్లా విద్యాధికారిని విజయ కుమారి

**శామీర్ పేట, జూన్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వారు పాఠశాల విద్యను కొనసాగించడానికి ప్రోత్సహించే దిశగా రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాలలో గల స్వయం సహాయక సంఘ సభ్యుల ద్వారా యూనిఫారాలు కుట్టించి పంపిణీ చేయుటకు తగిన మార్గదర్శకాలు జారీ చేయడం జరిగింది .ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ మేడ్చల్ మల్కాజ్గిరి ఆదేశానుసారం డిఆర్డిఏ, మెప్మా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఆధీనంలో గల 507 ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 89,565 మంది విద్యార్థిని విద్యార్థులకు జిల్లాల్లో గల స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫారాలు పంపిణీ చేయడంలో భాగంగా జూన్ 12 తేదీన పాఠశాలలు తిరిగి ప్రారంభించే రోజు వరకు ఒక జత యూనిఫారాలు అందజేయడం కోసం తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లాలో గల ఐదు గ్రామీణ మండలాలలో 8 మున్సిపాలిటీలలోని జిహెచ్ఎంసి పరిధిలోగల పాఠశాలల్లో మొత్తం 507 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు యూనిఫారాలు పుట్టించి సకాలంలో అందజేయడం కోసం సిద్ధం చేయడం జరిగింది. గ్రామీణ మండలాలలో 125 పాఠశాలలకు 11278 మంది విద్యార్థులకు, మునిసిపాలిటీలలో 117 పాఠశాలలకు 9921 మంది విద్యార్థులకు, బిహెచ్ఎంసి పరిధిలో 265 పాఠశాలల కు 28330 మంది విద్యార్థులకు దుస్తులను కుట్టించడం జరుగుతుంది. విద్యార్థిని విద్యార్థులకు యూనిఫారంలు కుట్టుటకు సంబంధిత పాఠశాలకు అందజేయుటకు ప్రభుత్వపు గతంలో 50 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం జిల్లాలోని స్వయం సహాయక సంఘ సభ్యులు టైలరింగ్ నేర్చుకుని ఉండటం,శిక్షణ పొంది ఉండటంతో ఉత్సాహంగా అనుకున్న ప్రకారం లక్ష్యాన్ని సాధించడం కోసం నడుం బిగించారు. మహిళా సంఘ సభ్యులను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వము గతంలో నిర్ణయించిన 50 రూపాయలకు అదనంగా మరో 25 రూపాయలు జోడించి 75 రూపాయలుగా చేయడం జరిగింది. ఇట్టి పెంపుదల వలన మహిళా సంఘ సభ్యులు మరింత ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. మండలంలో జిల్లాలో గల ఐదుగురు డిపిఎంలు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ప్రతి కేంద్రాన్ని ఏపీఎంలు మహిళా శక్తి కుట్టు కేంద్రాలను సందర్శిస్తూ ప్రోత్సహించడం జరుగుతుంది. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సర్వదా హర్షణ వ్యక్తం చేస్తున్నారు. గతంలో పాఠశాల విద్యార్థుల దుస్తులు కుట్టడానికి ఏజెన్సీల ద్వారా లేదా స్థానికంగా ఉన్న మహిళలకు అప్పగించేవారు. పాఠశాల ప్రారంభించిన రెండు మూడు నెలల వరకు పంపిణీ అవుతూ ఉండేవి. కానీ ప్రస్తుతం జిల్లాలోని మహిళలను ప్రోత్సహిస్తూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఒక అంకురార్పణ జరిగిందని చెప్పాలి. రోజువారి కూలి పనుల కన్నా స్థానికంగా గ్రామాలలోనే పని దొరకడం రోజుకు 400 నుండి 600 రూపాయల వరకు సంపాదించడానికి మంచి ఆదాయ వనరుగా ఈ కుటుంబ యంత్రాలు ఈ కుట్టు కేంద్రాలు సహకరిస్తున్నాయని చెప్పవచ్చు. మహిళలు వారి పిల్లలు కోసం ఎంత జాగ్రత్తగా దుస్తులు కుట్టుతారో అదే శ్రద్ధతో ప్రతి విద్యార్థికి దుస్తులు కుట్టాలని జిల్లా యంత్రాంగం సూచించడం జరిగింది మహిళలకు కొంత శ్రమ తగ్గించాలని ఆలోచనతో డిఆర్డిఏ ఆధ్వర్యంలో సుమారు 150 కుట్టుమిషన్ లను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మోటర్లు ఏర్పాటు చేయించడం జరిగింది. దీనితో మహిళలకు కొంత శ్రమ తగ్గి ఎక్కువ దుస్తులు కుట్టడానికి సౌకర్యం కలిగింది. ఇప్పటికే జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో గల పాఠశాలకు ఏపిఎంల ద్వారా మండల విద్యాధికారులకు దుస్తులు అందించడం జరిగింది. పాఠశాల ప్రారంభం కంటే ముందే దుస్తులు సిద్ధం చేయడం సర్వదా హర్షణ వ్యక్తపరుస్తున్నారు. కుట్టు కేంద్రాల ద్వారా ఉపాధి కల్పన కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి కలుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దుస్తులతో పాటు ఇతర పాఠశాలలు, గార్మెంట్ యూనిట్ వారు కూడా ముందుకు వస్తూ మహిళలను ప్రోత్సహిస్తామని హామీ ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ కూడా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శిస్తూ వారికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. జిల్లా విద్యాధికారిని శ్రీమతి విజయ కుమారి కూడా డిఆర్డిఏ ద్వారా మహిళలను ప్రోత్సహించడం చాలా సంతోషమని





స్థానికంగా మహిళలకు పాఠశాల దుస్తులు అందించడం జిల్లా యంత్రాంగం తరపున అభినందనలు తెలియపరిచారు. కీసర నుండి ఎంఈఓ దుస్తులు తీసుకున్న సమయంలో ఇంత తొందరగా దుస్తులు ఇవ్వడం ఒకంత ఆశ్చర్యానికి గురి అయినట్లు తెలపడం జరిగింది. మహిళా సాధికార దిశగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కొత్త పారిశ్రామికవేత్తలను తయారు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్టు అవసరం మేరకు బ్యాంకులు శ్రీనిధి ద్వారా రుణాలు అందించి పర్మినెంట్ కేంద్రాలు నిర్వహించే దిశగా తగు చర్యలు తీసుకుంటున్నట్లుగా డిఆర్డిఓ తెలియపరిచారు.

# ఈటలను సన్మానించిన గడ్డం సాయి



**రామంతపూర్, జూన్ 5 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఈటల రాజేందర్ ను ఉప్పల్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గడ్డం సాయి కిరణ్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు. బీసీల బిడ్డగా ఎన్నో ఉద్యమాలకు అండగా నిలిచిన ఈటల రాజేందర్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈటెల రాజేందర్ స్థానికుడు కాదని దుష్ప్రచారం చేసిన నేతలకు ఆయన గెలిపు తగిన సమాధానం చెప్పిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో ఈటల రాజేందర్ కు చోటు కల్పించాలని బిజెపి అధిష్టాన వర్గానికి గడ్డం సాయికిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగి వెంకట్ రెడ్డి, హనుమంతరావు, గడ్డం వెంకట సాయి హబ్సిగూడ నాయకులు పాల్గొన్నారు.

# బంగారు నంది అవార్డుకు ఎంపికైన కడవేర్గుల సతీష్.



**కరీంనగర్, జూన్ 05 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామంకు చెందిన కడవేర్గుల సతీష్ బంగారి నంది అవార్డుకు ఎంపిక అయ్యారు.దీంతో సతీష్ కు ఆహ్వాన పత్రిక పంపించారు, తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంక్షేమ సంఘం మూడవ వార్షికోత్సవం సందర్భంగా సతీష్ ను ఎంపిక చేశారు. కరీంనగర్ జిల్లాలో అత్యధిక పెళ్లిళ్లు చేయడం చేత బంగారు నందికి ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డు జూన్ 11 హైదరాబాదులోని రవీంద్రభారతిలో అందజేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్,తో పాటు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ ఆర్ కృష్ణయ్య యాదవ్,ఎమ్మెల్యే మూత్తా గోపాల్ తెలంగాణ ప్రిన్సిపాల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తో పాటు సినీ నటులు అల్లు అర్జున్, సుమన్ మరియు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ తదితరులు పాల్గొంటారు.

# వర్షాకాలం ముందస్తు జాగ్రత్తలు

### పూడికలు తీస్తున్న శానిటేషన్ సిబ్బంది

### జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర



**బండ్లగూడ జాగీర్, జూన్ 5 (నిఘా న్యూస్):** అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయించి రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు.కార్పొరేషన్ పరిధిలోని కాళీకానగర్, ఓంగనగర్ కాలనీలలో అండర్ డ్రైనేజీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలలో జెట్టింగ్ మెషిన్,డిసిల్టింగ్ ఆటో ద్వారా డ్రైనేజీలను శుభ్రం చేయించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీలో ఉన్న సీల్ట్ (మట్టి) మొత్తం తీసి ఇబ్బంది కలగకుండా చేయాలని అధికారులకు, సిబ్బందికి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్ సావిత్రి, డ్రైనేజీ టీం కాళీదాసు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోనే ఉంటా: బొత్స ఝాన్సీ



**విశాఖపట్నం, జూన్ 5 (నిఘా న్యూస్):** ఎన్నికలలో ఫలితాలు ఎలా వచ్చినా విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని పార్లమెంటు మాజీ సభ్యులు డాక్టర్ శ్రీమతి బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు. బుధవారం ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలలో వైసీపీ పార్టీ కి మద్దతు ఇచ్చిన ప్రజలకు, గత మూడు నెలలుగా ఎన్నికల కోసం కష్టపడిన కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు ఓటములు ఒకేలా తీసుకొని ప్రజా సేవకు అంకితం కావడం గత రెండున్నర దశాబ్దాలుగా సహజంగానే తీసుకుంటున్నామని ఇక నుంచి కూడా ప్రజా సేవకు ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఆమె అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి తమ నిర్మాణాత్మక సహకారం ఎల్ల వేళలా ఉంటుందని ఝాన్సీ లక్ష్మి తెలిపారు. పార్టీ కార్యకర్తలు నిరాశ పడకుండా ఇదివరకు లాగానే ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఝాన్సీ లక్ష్మి తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన గంగదారి బిక్షపతి, ఎరుకలి ఎల్లమ్మ, పాల్వంచ, మల్లమ్మ, బండారి మీనమ్మ, వీరి అందరికీ 50 కేజీ ల బియ్యాన్ని ఎ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.




–వలిగొండ, జూన్ 5 (నిఘా న్యూస్):

## దళిత హక్కుల పోరాట సమితి కరపత్రం విడుదల

### జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్



**వలిగొండ, జూన్ 5 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో దళిత కుల పోరాట సమితి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ మాట్లాడుతూ డిహెచ్పిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఈనెల 18,19,20 తేదీలలో యాదగిరిగుట్ట, మండలంలో లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో జరగనున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఇంకా అంటరానితనం అవమానీయ దురాచారాలు అత్యంత దారుణంగా జరుగుతున్నాయి రోజురోజుకు దళితులపైన కుల వివక్ష చూపిస్తున్నారు.ఇలాంటి అణచివేతలను ఎదిరించే విధంగా దళితులను సామాజిక సంఘటితంగా రాజకీయ చైతన్యపరచటకు ఈ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ మండల కో కన్వీనర్ మేడి దేవేందర్, సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, చొప్పరి వెంకటేష్,సుద్దాల సాయికుమార్, భూశి శివ, నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే జైలు ఖాయం

### చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం: ఈవో శ్రీనివాసరావు



**గోకవరం, జూన్ 5 (నిఘా న్యూస్):** మండలంలో ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి చూస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తానని పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం నుంచి పజులాబాద్ గ్రామానికి వెళ్లే రోడ్డుకి ఆనుకొని ఉన్న లైవ్ ఫిష్ సెంటర్ దాని ఎదురుగా ఉన్న ఖాళీ స్థలము పంచాయతీకి సంబంధించిందని తెలిపారు. దానిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించడానికి చూస్తున్నారని అలాంటి వారిని వదిలేది లేదని సెక్రటరీ చెప్పారు. ఇప్పటికే అక్రమంగా ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి చూసిన వారిపై చట్టపరమైన కేసు నమోదు చేశామని తెలిపారు. బుధవారం అక్రమాలకు గురవుతున్న స్థలం వద్దకు వెళ్లి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు పరిశీలించి హెచ్చరిక బోర్డులను జారీ చేయించారు.

## వైరా లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు..

**తల్లాడ, జూన్ 5 (నిఘా న్యూస్):** వైరా లయన్స్ క్లబ్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి దంపతుల కుమారుడు ఉంద్రు అజయ్ బాబు నీట్ పరీక్షలో ర్యాంకు సాధించడం ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల లయన్స్ సభ్యులు అభినందనలు తెలియజేసారు. అభినందనలు తెలిపిన వారిలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ ట్రెజరర్ చింతలపూడి వెంకటేశ్వరరావు రీజియన్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత వర్తకసంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు సభ్యులు మరికంటి రాంగోపాల్ చింతోజు నాగేశ్వరరావు కొత్త వెంకటేశ్వరరావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు హనుమాయమ్మ గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ ట్రెజరర్ తోటకూర శ్రీకాంత్ లగడపాటి రాజ్యలక్ష్మి ఉయ్యూరి రామకృష్ణ తదితర అభినందనలు తెలియజేసి అభినందించారు.

## ఎంపీ తో కలిసి ధర్మపురిని అభివృద్ధి చేస్తా

### ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జూన్ 5 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి మాట్లాడుతూ.. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించిందుకు పెద్దపెల్లి పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో పార్లమెంట్లోని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్క చేయకుండా వంశీ గెలుపుకోసం కష్టపడటం జరిగిందన్నారు. ధర్మపురి పట్టణంలో శ్రీలక్ష్మినరసింహ స్వామి వారి పుణ్యక్షేత్రం ఉన్నందున బీజేపీ పార్టీ నాయకులు హిందూ మతం పేరుతో ఒక సెంటిమెంట్ వాతావరణాన్ని సృష్టించడం వల్ల ఓటింగ్ శాతం కొంత తగ్గిందన్నారు. ఎలక్షన్ కోడ్ అనంతరం ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో పత్తిపాక రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి ధర్మారం, వెల్గటూర్ మండలంలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే విధంగా పనిచేయాలన్నారు. కార్యకర్తలు ఎవరుగొడవలకుదిగవద్దని తెలిపారు. నియోజకవర్గాన్ని ఎంపీగా వంశీ,ఎమ్మెల్యేగా లక్ష్మణ్ కుమార్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,రుప్లనాయక్,కొత్త నరసింహులు,కొడారి హనుమయ్య, కాంపల్లి రాజేశం, ఒరెం చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి




**గండిపేట్, జూన్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి అండగా నిలవాలని గండిపేట మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గండిపేట్ మండలం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ నార్సింగ్ పిహెచ్‌వో విమలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాల మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వ నిర్ణయించిన అనేక ట్రైనింగ్లు పొందారన్నారు. ఆశాలకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారన్నారు. ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు కోవాలన్నారు.సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆ తర్వాత ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు అందిస్తున్న పారితోషకాల రూపాయలు 18,000 పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలన్నారు. గతంలో ఇచ్చినట్లు ఆశలకు ప్రతినెల రెండవ తేదీన పారితోషకాలు చెల్లించాలన్నారు. ఆశాలకు ఇన్సూరెన్స్ రూపాయలు యాభై లక్షల చెల్లిస్తూ సర్కులర్ జారీ చేయాలని,గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రస్తుత సెలవులు కల్పిస్తూ వెంటనే సర్కులను జారీ చేయాలన్నారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు ఆరు నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి ఆశాలకు పరివారం తగ్గించాలి జాబ్ ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ జ్యోతి,కవిత, అరుణ,రుక్మిణి తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

## మెడికల్ ఫలితాల్లో న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ..






- ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు..
- విద్యార్థులు అభినందించిన...
- వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్

**ఖమ్మం/వైరా, జూన్ 5 (నిఘా న్యూస్):** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన మెడికల్ ఫలితాల్లో వైరాకు చెందిన న్యూ లిటిల్ ఫర్ స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ కళాశాలకు చెందిన ఎక్కిరాల కీర్తి ఆల్ ఇండియాలో 2061 గుడి పూడి ఉదయ భాస్కర్ 4324 ఉంద్రు అజయ్ బాబు 21270 ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మిఠాయి తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా ప్రాంతం విద్యార్థులకు న్యూ లిటిల్ ఫర్ స్కూల్ విద్యా నాణ్యమైన విద్యను అందిస్తుందని చెప్పారు. ఖమ్మం జిల్లాకే ఈ విద్యాసంస్థ తలమానికంగా నిలిచిందని కొనియాడారు. మొదటి బ్యాచ్ లోనే ఐఐటి ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి విద్యాసంస్థలకు విద్యార్థులు ఎంపిక అయ్యేలా యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. నీట్ పరీక్ష ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు మెడిసిన్ లో సీట్లు సాధించటం వైరా కే గర్వకారణం అని అన్నారు. ఈ విద్యా సంస్థ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి వైరా కీర్తి ప్రతిష్టలను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.కరస్పాండ్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థులు నీట్ పరీక్షకు క్రమశిక్షణతో కష్టపడి చదివి ర్యాంకులు సాధించడం న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థకే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల కళాశాల విద్యార్థులు పోటీ పరీక్షలు మరిన్ని ర్యాంకులు సాధిస్తారని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి నాయకులు కట్ల రంగారావు డైరెక్టర్లు డాక్టర్ కాపమురళీకృష్ణ కుర్ర సుమన్ లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబుఅధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎంపీలు రఘునందన్‌రావు..

# డికె ను సన్మానించిన బీజేపీ నేతలు





**గండిపేట్, జూన్ 5 (నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ల విజయవంత పాలనకు ఈసారి ఎన్నికల్లో ప్రజలు అంగీకరించారని అందువల్లే అన్ని రాష్ట్రాలలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇన్‌చార్జ్ టి.అంజన్‌కుమార్, మణికొండ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ కె.నరేందర్‌రెడ్డిలు అన్నారు.మణికొండ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, మహబూబ్‌నగర్ జిల్లా ఎంపీ డి.కె.అరుణలను వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేలు అందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముచ్చటగా మూడవ సారి నరేంద్రమోడీ ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని అన్నారు. ఆయన పదవి కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.అన్ని వయస్సుల వారు మెచ్చేలా ప్రధాని మోడీ దేశానికి దిశానిర్దేశనం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సి.బీరప్ప, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు జె.సిద్ధప్ప, జిల్లా నాయకులు ఎం.రాఘవరెడ్డి, నర్సింగ్‌రావు, సి.హెచ్.ఇందిరా, అనితదేవి, కౌన్సిలర్ వందన,శ్వేత,కోఆప్షన్ సభ్యులు లక్ష్మి, నాయకులు సంగీత, సుజాత, బి.శివకుమార్, శివరాంరెడ్డి,రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సత్యం జన్మదిన వేడుకలు



**రామడుగు, జూన్ 5 (నిఘా న్యూస్):** చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామడుగు మండల కేంద్రంలో భారీ కేక్ ను కోసి గ్రామస్తులకు పంచిపెట్టారు. అనంతరం టపాసులను పేల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యావంతుడైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని వెంటనే స్పందించి ఆదుకుంటున్నారని, ఆయన సేవలు ఎనలేనివి అని గుర్తు చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల పరిషత్ అధ్యక్షులు జవ్వాజి హరీష్, దేశరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోల రమేష్, జిల్లా బీసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, గుండి ఎంపిటిసి శ్యామ్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వెన్న రాజమల్లయ్య, మాజి సర్పంచ్ లు బాలగౌడ్, అజయ్ రెడ్డి, నాయకులు పంజాల శ్రీనివాస్, హన్మంతు, నర్సింగ్ బాబు, రామడుగు గ్రామ శాఖ అధ్యక్షులు కర్నే శ్రీను, సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో లంచాలకు మంచం వేస్తున్న అధికారులు

### అధికారులకు చుట్టాలుగా మారిన మట్టి మాఫియా
### అవినీతికి అధికారులను సస్పెండ్ చేయాలి
### కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి



**తూప్రాన్, జూన్ 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల పదో వార్డు వెంకటాపూర్ పి.టీ శివారులో గల సర్వే నంబర్ 213, 164, 165, 166 ప్రభుత్వ భూములు మట్టి మాఫియా ద్వారా కబ్జాలకు గురై పూర్తిగా సాగుకు పనికి రాకుండా చేస్తూ లక్షలాది రూపాయలు లంచాల రూపంలో అధికారులకు ముట్ట చెబుతూ కోట్లాది రూపాయలు మట్టి మాఫియా నేరస్థులు సంపాదిస్తూ ఉంటే లంచాలకు అలవాటు పడిన అధికారులు ప్రభుత్వ భూములను మట్టి మాఫియా వ్యక్తులకు అప్పగించి చోద్యం చూస్తున్నారు. గ్రామస్తులు ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన ఫిర్యాదు చేసిన మాఫియా వ్యక్తులు ఇచ్చే లంచాలకు అలవాటు పడిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా తూప్రాన్ పై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రత్యక్షంగా ఇట్టి భూములను పరిశీలించి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భవనాలకు గాని క్రీడా స్థలాలకు గాని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను గాని కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కోరారు. వెంటనే మట్టి మాఫియాకు అనుకూలించే ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

## ప్రియుడి మోజులో భర్తపై హత్యా యత్నం

### మాంటిసోరి విద్యా సంస్థ కరస్పాండెంట్ పై భార్య హత్యాయత్నం



**పెబ్బేరు, జూన్ 5 (నిఘా న్యూస్):** ప్రియుడి మోజులో పడి ఓ భార్య అతడితో కలిసి భర్తను కడతేర్చే పన్నాగం పన్నిన హత్యయత్నం కేసును పెబ్బేరు పోలీసులు రెండురోజుల్లో చాకచక్యంగా ఛేదించారు. ఈ ఉదంతం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెబ్బేరు మండలం చెల్లిమిల్ల (కిష్టారెడ్డిపేట)కు చెందిన సూరగౌని ప్రత్యూష కోడేరు మండలం రాజాపురం గ్రామానికి చెందిన అమ్మ తమ్ముడు మేనమామ రాజేందర్ గౌడ్ తో 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు కూతుర్లు.కాగా పెబ్బేరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా మాంటిసోరి విద్యాసంస్థను నెలకొల్పి నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న పీఈటి మహేష్ యాదవ్ తో కొన్ని సంవత్సరాలుగా ప్రత్యూష వివాహేతర సంబంధం నడుస్తున్న క్రమంలో భర్త రాజేందర్ గౌడ్‌కు తెలియడంతో పిఈటి మహేష్ ను హెచ్చరించి పాఠశాలలో ఉద్యోగ మానేయాలని చెప్పారు. ఇట్టి విషయాన్ని ప్రియురాలు ప్రత్యూషకు తెలుపగా భర్త అడ్డు తొలగించుకోవాలని ప్రియుడితో కలిసి పన్నాగం పన్నింది. ఈ క్రమంలో జూన్ 1 శనివారం రాత్రి భర్తకు మత్తు కలిపిన భోజనం పెట్టింది. అతను నిద్రలోకి జారుకోగా అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ప్రియుడిని పిలిపించి రాజేందర్ గౌడ్ మెడపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి అతను చనిపోయాడని అక్కడినుంచి పారిపోయాడు. కొద్దిసేపటి తర్వాత నిద్ర నుంచి జారుకుని రాజేందర్ గౌడ్ తన కూతుర్ని లైట్ వేయమని అడగగా మెడపై గాయాలు ఉన్నవని కూతురు తెలిపింది. వెంటనే భార్య ప్రత్యూషకు తెలుపగా వెంటనే పెబ్బేరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు జరిపిన విచారణలో భార్య ప్రత్యూషను అదుపులోకి తీసుకొని విచారించగా ఈ సంఘటన వెలుగు చూసింది. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి వారిద్దరిని రిమాండ్ కు తరలించారు. ఇట్టి కేసును రెండు రోజుల్లో చేదించిన కొత్తకోట సిఐ రాంబాబు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి లను వనపర్తి ఎస్పి రక్షితమూర్తి అభినందించారు.

# ఎపి అసెంబ్లీ రద్దు

## నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్




**అమరావతి, జూన్5 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆర్టికల్ 174 ప్రకారం మంత్రివర్గం సిఫార్సు మేరకు ఏపీ శాసనసభను రద్దు చేస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. తెదేపా 135, జనసేన 21, భాజపా 8 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందాయి. దీంతో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఏపీ అసెంబ్లీని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రద్దు చేశారు. 15వ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఏపీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ – జనసేన – బీజేపీ కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పటిదాకా అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి. ఫలితంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గవర్నర్ ను కలిసి రాజీనామా సమర్పించారు. ఆయన రాజీనామాను ఆమోదించిన గవర్నర్.. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేసేవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు.ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టీడీపీ 135, జనసేన 21, బీజేపీ 8 అసెంబ్లీ స్థానాల్లో గెలిచాయి. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పడడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం అమరావతిలో ఉంటుందని గతంలోనే ప్రకటించారు.

# రెవెన్యూ శాఖలో దస్త్రాలను ప్రాసెస్ చేయవద్దు

## ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఆదేశాలు

**అమరావతి,జూన్5(నిఘా న్యూస్):** రెవెన్యూ శాఖలో ముఖ్యమైన దస్త్రాలను ప్రాసెస్ చేయవద్దని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పేషీలోని రికార్డులు, దస్త్రాలను జాగ్రత్తపరచాలని సిబ్బందికి సూచించారు. గుత్తేదారులకు నిధుల విడుదల, భూ కేటాయింపు దస్త్రాలు నిలిపివేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. బదిలీలు, సెలవులపై కూడా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. మరో వైపు సచివాలయంలోని మంత్రుల ఛాంబర్లను సాధారణ పరిపాలనశాఖ స్వాధీనం చేసుకుంటోంది. మంత్రులు, సలహాదారుల పేషీల నుంచి నేమ్ బోర్డులను జీఏడీ సిబ్బంది తొలగించారు. మంత్రుల పేషీల్లోని ఫర్నీచర్, కంప్యూటర్ల వివరాలను నమోదు చేసుకుని జీఏడీ అధికారులు లెక్కలు సరిపోల్చుకుంటున్నారు. వ్యక్తిగత సామగ్రి సచివాలయం నుంచి బయటకు తీసుకెళ్లేందుకు బిల్లులు చూపించాలని అధికారులు స్పష్టం చేశారు.

# పవన్‌కు వెంకటేశ్ అభినందనలు



**హైదరాబాద్, జూన్5 (నిఘా న్యూస్):** పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేనాని పవన్ కళ్యాణ్ విజయం పట్ల టాలీవుడ్ అగ్ర కథానాయకుడు వెంకటేశ్ ట్వీట్టర్ ఎక్స్ ద్వారా స్పందించారు. ప్రియమైన పవన్ కల్యాణ్ చారిత్రక విజయం సాధించినందుకు కంగ్రాచ్యులేషన్స్. ఇంతటి ఘన విజయాన్ని అందుకోవడానికి నీకంటే అర్హులెవరూ లేరు మిత్రమా. నువ్వు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఇకమీదట కూడా నీ కఠోర శ్రమతో, నీ శక్తితో, ప్రజలకు సేవ చేయాలన్న అంకితభావంతో స్ఫూర్తి కలిగిస్తూనే ఉండాలని కోరుకుంటున్నాను..‘ అంటూ వెంకీ ట్వీట్ చేశారు. మీకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను పిఠాపురం ఎమ్మెల్యే గారూ అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

# క్రికెట్ ఆడుతూ...గుండెపోటుతో యువకుడు మృతి

**నిజామాబాద్,జూన్5(నిఘా న్యూస్):** గుండెపోటు అంటే ఒకప్పుడు వయసు పైబడిన వాళ్లకు మాత్రమే వచ్చేది. కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా పసి పిల్లల నుంచి పెద్ద వాళ్ల దాకా ఎవరికి ఎప్పుడు వస్తుందో చెప్పడం కష్టమైపోయింది. అప్పటిదాకా ఆడుతూ పాడుతూ ఉన్న వాళ్లు ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోతున్నారు. ఇలాంటి ఘటనలను ఇప్పటికే మనం చాలానే చూస్తూనే ఉన్నాం. తాజాగా నిజామాబాద్‌లో ఓ యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతమ్‌నగర్‌కు చెందిన యువకుడు బుధవారం ఉదయం క్రికెట్ ఆడేందుకు బయటకు వెళ్లాడు. అమ్మ వెంచర్‌లో క్రికెట్ ఆడుతుండగా ఛాతిలో నొప్పి వస్తుందని కిందపడిపోయాడు. ఇది గమనించిన స్నేహితులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే విజయ్ మృతిచెందాడు.

# మా అసోసియేషన్ నుండి నటి హేమ సస్పెండ్

**హైదరాబాద్,జూన్5(నిఘా న్యూస్):** టాలీవుడ్ నటి హేమకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను ఆమెను సస్పెండ్ చేస్తూ ‘మా’ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మా అసోసియేషన్‌లో నటి హేమ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మా అసోసియేషన్ అధ్యక్షుడు,హీరో మంచు విష్ణు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇప్పటికే మా అసోసియేషన్ గ్రూప్‌లో సందేశం పంపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సభ్యత్వం శాశ్వత రద్దుపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో గత నెల 20న తెలుగు సినీ నటి హేమ దొరికిపోయిన విషయం తెలిసిందే. మొదటగా ఆమె తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయింది. బెంగళూరు రేవ్ పార్టీలో ఉన్న హేమ.. హైదరాబాద్ ఫాంహౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నట్లు వీడియో రూపంలో విడుదల చేసి పోలీసులతో పాటు అందరినీ తప్పు దారి పట్టించింది. ఈ విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు అమెను అరెస్ట్ చేసింది. తర్వాత సీసీబీ పోలీసులు ఎదుట విచారణ చేశారు. అయితే డ్రగ్స్ కూడా సప్లై చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో అనేకల్ నాల్గో అడిషనల్ సివిల్, జేఎంఎఫ్‌సీ కోర్టులో హేమను హాజరుపరిచారు. ఇందులో భాగంగా ఆమెకు జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# అవమానాలకు ఎదురునిలిచి దృఢంగా నిలబడ్డావు

## రాహుల్ గాంధీని పొగుడుతూ ప్రియాంక పోస్టు



**న్యూఢిల్లీ,జూన్5(నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్ని అవమానాలు ఎదురైనా దృఢంగా నిలబడ్డావ్ అంటూ రాహుల్ గాంధీని పొగుడుతూ ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పట్టించుకోకుండా కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించావు అని రాహుల్‌ను కొనియాడారు. లోక్‌సభ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు అయ్యాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి కేవలం 292 సీట్లతోనే సరిపెట్టుకుంది. ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏకు ఇండియా కూటమి గట్టిపోటీ ఇచ్చింది. ఊహించని విధంగా 234 సీట్లు కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాహుల్ గాంధీని పొడుగుతూ పోస్ట్ పెట్టారు. వారు నిన్ను ఎంతగానో అవమానించారు.. అవహేళన చేశారు..వారు ఏం చేసినా సరే నువ్వు దృడంగా నిలబడ్డావ్, అవరోధాలు ఎదురైనా కూడా వెనక్కి దగ్గలేదు. నీపై అబద్దాలు ప్రచారం చేసినా నీ పోరాటాన్ని ఆపలేదు. ప్రతి రోజు నీపై కోపం చూపించినా నీ దరికి చేరనీయలేదు. వాళ్లందరికీ ఇప్పుడు అర్థం అవుతుంది. నువ్వు మాలో అందరి కంటే ధైర్య వంతుడివి అని మాకు తెలుసు. నీ సోదరిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను అంటూ ప్రియాంక ఎమోషన్ ట్వీట్ చేశారు. కాగా ప్రస్తుతం ఈ ట్వీట్ ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉంటే ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ తీవ్రంగా శ్రమించింది. ముఖ్యంగా రాహుల్, ప్రియాంక గాంధీ స్టార్ క్యాంపెయిన్ నిర్వహించి బీజేపీ ఆశలకు గండి కొట్టారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ప్రియాంక గాంధీ కూడా తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. భావోద్వేగ ప్రసంగాలతో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.రాహుల్, ప్రియాంక ప్రచారానికి తోడు ఖర్గే వ్యూహాలు కూడా ఫలించాయి. దీంతో కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో భారీగా పుంజుకుంది. కాంగ్రెస్ కంచు కోటగా భావించే అమేథీ, రాయ్ బరేలీలో సైతం భారీ మెజారిటీని సాధించింది. బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీని ఓడించి రాహుల్ గాంధీ రివేంజ్ తీర్చుకున్నారు.

# కోలుకున్న స్టాక్ మార్కెట్లు

## ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటు ప్రకటనతో కళకళ



**ముంబయి,జూన్5(నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడడంతో భారీ నష్టాలు మూటగట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కోలుకోవడమే కాకుండా భారీ లాభాలను నమోదు చేశాయి. చరిత్రలోనే అతిపెద్ద నష్టంతో షాక్‌లోకి జారుకున్న మదుపరికి.. ఓ విధంగా కోలుకునే అవకాశం లభించింది. భాజపాకు సొంతంగా మెజారిటీ రాకపోయినా.. మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవడంతో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 2,500 పాయింట్ల మేర లాభపడి.. తిరిగి తన 74వేల మార్కును నిలబెట్టుకుంది. నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 73,027.88 (క్రితం ముగింపు 72,079.05) దాదాపు వెయ్యి పాయింట్ల లాభంతో ప్రారంభమైంది. కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. తర్వాత లాభాల్లోనే కొనసాగింది. కేంద్రంలో మరోసారి అధికారం ఏర్పాటు దిశగా ఎన్డీయే అడుగులు వేస్తుండడంతో సూచీలు భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,534.82 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,303.19 పాయింట్ల లాభంతో 74,382.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 778.50 పాయింట్ల లాభంతో 22,663 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.37గా ఉంది. సెన్సెక్స్‌లో అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ÷నాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77.39 డాలర్లకు చేరగా.. బంగారం 2350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఔ÷ూఇ) అరుదైన ఘనత నమోదు చేసింది. కేవలం ఒక్క ట్రేడింగ్ రోజులోనే అత్యధిక లావాదేవీలు జరిపి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని ఎన్ఎస్ఈ ఎండీ, సీఈఓ ఆశిష్‌కుమార్ చౌహాన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. ’బుధవారం (జూన్ 5) ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు 6 గంటల 15 నిమిషాల పాటు సాగిన ట్రేడింగ్ సెషన్‌లో ఎన్ఎస్ఈ 1971 కోట్ల (19.71 బిలియన్) ఆర్డర్‌లను ప్రాసెస్ చేసింది. 28.05 కోట్ల (280.55 మిలియన్లు) ట్రేడ్‌లను నిర్వహించింది. ఒక్క రోజులోనే అత్యధిక లావాదేవీలు నిర్వహించి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది’ అని పేర్కొన్నారు.

# సీఎం పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా

**ఒడిశా,జూన్5(నిఘా న్యూస్):** ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా చేశారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో సీఎం పదవికి ఆయన రాజీనామా చేశారు. గవర్నర్ రఘుబర్ దాస్ ను కలిసి, తన రాజీనామా లేఖను అందించారు. కొద్దిసేపటికి.. నవీన్ పట్నాయక్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు గవర్నర్ ప్రకటించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా ఉండాలంటూ నవీన్ పట్నాయక్‌ను కోరారు. ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలతోపాటు పార్లమెంటు ఎన్నికలు కూడా నిర్వహించారు. ఈ రెండు ఎన్నికల్లోనూ బీజేపీ విజయ దుందుభి మోగించింది. రాష్ట్రంలో మొత్తం 147 అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో బీజేపీ 78 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో బీజేపీకి మెజారిటీ సీట్లు దక్కాయి. బిజదకు 51 సీట్లు, కాంగ్రెస్ కు 14 సీట్లు, ఇతరులకు 4 సీట్లు దక్కాయి. దీంతో ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీకి మెజారిటీ సీట్లు వచ్చాయి. అదేవిధంగా ఒడిశాలో మొత్తం 21లోక్ సభ స్థానాలు ఉండగా 20చోట్లా కూడా బీజేపీ విజయం సాధించింది.మిగతా ఒక్కచోట మాత్రం కాంగ్రెస్ విజయం సాధించింది. అయితే, లోక్ సభ ఎన్నికల్లో బిజూ జనతా దళ్ పార్టీ మాత్రం ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేకపోయింది. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో అధిక సీట్లను కైవసం చేసుకోవడంతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో భారీ చర్చ నడుస్తోంది. రెండున్నర దశబ్దాల తరువాత రాష్ట్ర సీఎంగా కొత్త వ్యక్తి రానుండటంతో ఆ రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. బీజేపీ తరఫున కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర మాజీ మంత్రి జోయల్ ఓరం, బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పండ ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు సమాచారం.అయితే, వీరంతా లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించడంతో ఒడిశా సీఎంగా కొత్తవారిని బీజేపీ పరిచయం చేసే అవకాశం ఉందంటూ స్థానికంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఒడిశాను 24 ఏళ్లపాటుగా ఏకధాటిగా పాలించినటువంటి బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కు తొలిసారి ఓటమి ఎదురవ్వడం, నవీన్ పట్నాయక్ కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎవరిని తీసుకువస్తుందనే విషయంపై ఉత్కంఠ ఆ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతోంది.

# ఉత్తరకాశీలో ఘోర విషాదం..





- హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందం
- ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం
- నలుగురు మృతి, చిక్కుకున్న మరో 18 మంది యాత్రికులు

**న్యూఢిల్లీ,జూన్5(నిఘా న్యూస్):** ఉత్తరకాశీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందంలో నలుగురు మృతి చెందారు. ఉత్తరాఖండ్‌లోని ఎగువ హిమాలయ పర్వతాల్లో సహస్త్రతల్ వద్దకు 22మందితో కూడిన బృందం ట్రెక్కింగ్‌కు వెళ్లింది. వీరిలో నలుగురు మృతి చెందగా.. ఇంకా 18 మంది హిమాలయాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో 5మందిని ఉత్తరాఖండ్ విపత్తు నిర్వహణ బృందాలు కాపాడాయి. మిగతా వారిని కూడా రక్షించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టింది. ట్రెక్కింగ్ బృందం గత నెల 29న 22మందితో కలిసి హిమాలయన్ వ్యై ట్రెక్కింగ్ ఏజెన్సీ వద్దకు వెళ్లారు. అయితే హిమాలయాల్లో సుమారు 4,400 మీటర్ల ఎత్తులో సహస్త్రతల్ సరస్సు ఉంది. ఇక్కడకు వెళ్లిన బృందం.. తిరుగు ప్రయాణంలో దారి తప్పారు. ఒక్కసారిగా ప్రతికూల



వాతావరణం ఏర్పడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు విపత్తు శాఖ తెలిపింది. అయితే ఇందులో 18 మంది కర్ణాటకకు చెందిన ట్రెక్కర్లు ఉండగా.. ఒక్కరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ఉన్నారు. వీరందరినీ ముగ్గురు అక్కడే ఉన్న స్థానిక గైడ్లు తీసుకెళ్లినట్లు సమాచారం. వీరంతా ఎంతసేపటికి బేస్ క్యాంపునకు చేరుకోకపోవడంతో ట్రెక్కింగ్ ఏజెన్సీ అప్రమత్తమై చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందడంతో హెలికాప్టర్ సహాయంతో ఎస్డీఆర్ఎఫ్ గాలిస్తున్నట్లు ఉత్తరకాశీ కలెక్టర్ తెలిపారు. ఇదే కాకుండా సహాయక చర్యల కోసం ఇండియన్ నేవీకి సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. దారి తప్పిన వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే జాడ తప్పిన ట్రెక్కింగ్ బృందం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఏరియల్ రిస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లు వివరించారు. హెలిప్యాడ్, మట్లీ, హర్సిల్ వంటి సహాయక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతానికి రక్షణ సిబ్బందితోపాటు వైద్య బృందం పంపించినట్లు తెలిపారు. అంతకుముందు ఉత్తరకాశీ, భట్వాడీ ఆస్పత్రులను అప్రమత్తం చేయడంతోపాటు తక్షణ వైద్యం కోసం అంబులెన్స్‌తో పాటు హెలికాప్టర్లను పంపినట్లు వివరించారు.

# ఇండియా కూటమిలోకి చంద్రబాబు రావడం ఖాయం

## మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే

**న్యూఢిల్లీ,జూన్5(నిఘా న్యూస్):** హస్తినలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఈసారి ఎన్డీయేకి ఈసారి ఛాన్స్ ఇవ్వకూడదని భావిస్తోంది ఇండియా కూటమి. అందుకు తగ్గట్టుగా తెర వెనుక మంతనాలు సాగిస్తోంది. బుధవారం సాయంత్ర ఢిల్లీలో ఖర్గే అధ్యక్షతన ఇండియా కూటమి నేతలు సమావేశమవుతున్నారు. మంగళవారం ఫలితాలు వెలువడిన తర్వాత ఓ వైపు కాంగ్రెస్, మరోవైపు ఇండియా కూటమి నేతలు ఎన్డీయేలోని మిత్రులతో సంప్రదింపులు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని విషయాలు బయటపెట్టారు మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే. బీజేపీ చేతిలో వేధింపులకు గురైన వారంతా తమతో వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ముఖ్యంగా చంద్రబాబును మోదీ సర్కార్ వేధించిందని చెప్పుకొచ్చారు. చంద్రబాబు, నితీష్‌కుమార్‌తో మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం బీజేపీకి 240 సీట్లలో విజయం సాధించింది. మిత్రులతో ఆ సంఖ్య 292కు చేరింది. అటు ఇండియా కూటమికి 235 స్థానాలు వచ్చాయి. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే అందుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 272 సీట్లు. చంద్రబాబు–జనసేన, నితీష్‌కుమార్ పార్టీలకు 30 సీట్లు వచ్చాయి. బీజేపీ తర్వాత ఎన్డీయేలో ఎక్కువ సీట్లు వచ్చిన పార్టీల్లో టీడీపీ 16 సీట్లు రాగా, జేడీయూ 12 సీట్లు ఉన్నాయి. ఎన్డీయేకు బాబు, నితీష్ దూరమైతే ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నమాట. సాయంత్రం ఢిల్లీ వేదికగా ఇండియా కూటమి సమావేశం జరగనుంది. అందులోని తీసుకున్న నిర్ణయంపై తదుపరి అడుగులు వేయనుంది ఇండియా కూటమి. మొత్తానికి ఎప్పుడూ లేని విధంగా బీజేపీకి ఓటర్లు వెరైటీగా తీర్పు ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసును సుమోటోగా స్వీకరణ

## పలువురికి నోటీసులు జారీ

**హైదరాబాద్,జూన్5(నిఘా న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుంది. న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని తెలిపింది. మీడియాలో వచ్చిన వివిధ కథనాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. దానిపై విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై పూర్తి వివరాలతో నాలుగు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని.. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3 తేదీకి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిగ్ టీవీలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రాజకీయ నేతలు, వ్యాపారస్థుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు బిగ్ టీవీలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం రేపింది. ప్రణీత్ రావు, ప్రభాకర్, భుజంగరావు, రాధాకిషన్ రావులు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. 2018 నుంచి రాష్ట్రంలో అందరు అధికారులు, నేతల ఫోన్లను ట్యాప్ చేసిన డేటాను.. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మాయం చేశారు. హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేసి.. నాలాల్లో పడేసినట్లు చెప్పారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుకంతా ఉన్నది గులాబీ బాసేనన్న నిజాన్ని బట్టబయలు చేశారు.

# పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకుంటా..

## ముద్రగడ పద్మనాభం సంచలన ప్రకటన

**అమరావతి,జూన్5(నిఘా న్యూస్):** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేసి.. భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందుకున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఎన్నికలకు ముందు.. పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేసి గెలిస్తే.. తన పేరు మార్చుకుంటానని కాపు ఉద్యమ నేత, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం ఛాలెంజ్ చేశారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఊహించని రీతిలో మెజార్టీ సాధించి.. విజయాన్ని అందుకోవడంతో తన పేరును మార్చుకునేందుకు ముద్రగడ పద్మనాభం సిద్ధమయ్యారు. పిఠాపురంలో పవన్ ను ఓడిస్తానని సవాల్ చేసి ఓడి పోయానని, త్వరలోనే తన పేరును పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు గెజిట్ పబ్లికేషన్ కోసం అంతా సిద్ధం చేసుకున్నట్లు వివరించారు. పవన్ ను ఓడించకపోతే తన పేరును మార్చుకుంటానని శపథం చేసిన ముద్రగడ పద్మనాభం తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు.పవన్ కల్యాణ్ ను పిఠాపురంలో ఓడించేందుకు ప్రత్యర్థిగా వంగా గీతను నిలబెట్టిన వైసీపీ.. ఆమెను గెలిపించే బాధ్యతను ముద్రగడ పద్మనాభంకు అప్పగించింది. ఈ క్రమంలోనే ముద్రగడ పవన్ ను ఓడిస్తానని సవాల్ చేశారు. ఇక్కడ ఆయనొక విషయం మరిచారు. కాపు సామాజిక వర్గమంతా పవన్ కు అండగా ఉందన్న విషయాన్ని మరచి.. సవాల్ చేసిన ముద్రగడ ఆ సవాల్ లో ఓడిపోయారు. ఛాలెంజ్ మేరకు.. తన పేరును మార్చుకోవడానికి సిద్ధమయ్యారు.

# శ్రీలంకను వణికిస్తున్న భారీ వర్షాలు..

## ఒక్కరోజే 10మంది మృతి

**రతన్‌పూర్,జూన్5(నిఘా న్యూస్):** శ్రీలంకను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి దేశమంతా అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా దేశంలోని పలు ప్రాంతాలు నీటమునగగా.. బలమైన ఈదురుగాలులకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దేశ రాజధాని కొలంబోలో 7 జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయి. దీంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఒక్క రోజే 15మంది మృత్యువాత పడ్డారు. రతన్ పూర్ జిల్లాలో వరదల కారణంగా ఆరుగురు మృతి చెందగా..కొండచరియలు విరగడంతో మరో ముగ్గురు దుర్మరణం చెందారు. విపరీతమైన ఈదురుగాలులకు చెట్లు విరిగిపడడంతో ఒక్కరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా, వరదల ధాటికి మరో 15మందికి పైగా గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.దేశ రాజధాని కొలంబోతోపాటు రతన్ పూర్ ప్రాంతాల్లో సుమారు 300 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ వరదల ధాటికి 4వేలకు పైగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా.. 100కుపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదే విధంగా రోడ్లు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పలు చోట్ల స్తంభాలు సైతం నేలమట్టం కావడంతో ముందస్తుగా అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా పడవలతో కూడిన శ్రీలంక సైన్యం బృందాన్ని పంపించి సహాయక చర్యలు చేపట్టింది. ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. కాగా, వర్షాలు పడే ప్రాంతాల్లో ఇప్పటికే అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

## ఇవిఎంల భద్రతపై కలెక్టర్ దృష్టి



**ఖమ్మం, జూన్ 5(నిఘా న్యూస్):** ఇవిఎం ల భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ గోడౌన్ లో లోకసభ సాధారణ ఎన్నికల ఇవిఎం లను,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి గదులకు సీళ్ళు వేశారు. ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల్లో వినియోగించిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఆయా గదుల్లో భద్రపరచారు. వివిప్యాట్లను మొదటి అంతస్థులోని హాల్లో సెగ్మెంట్ల వారిగా భద్రపర్చారు. రిటర్నింగ్ అధికారి,సహాయ రిటర్నింగ్ అధికారులు, సెగ్మెంట్ తహశీల్దార్లు ఇవిఎం యంత్రాలను లెక్కపెట్టి సరిచూసుకొన్నారు.అనంతరం జిల్లా కోశాగార స్ట్రాంగ్ రూంలో భద్రపరచిన స్టాట్యూటరీ కవర్లు, వివిప్యాట్ స్లిప్పులు, ఇవిఎం పేపర్లు, 17-సి, పీవో డైరీ తదితర పత్రాల భద్రతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సిహెచ్. స్వామి, రాంప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి తుళ్ళూరి బ్రహ్మయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. నాగరాజు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, స్వతంత్ర్య అభ్యర్థులు టి. సోగ్రామ్ నాయక్,బి.సునీల్ నాయక్, అధికారులు తదితరులు ఉన్నారు.

## మనసున్న మారాజులూ... నిమిషం ఇటు చూడండి

### అమ్మ నాన్నలను కోల్పోయిన దివ్యాంగులు
### తండ్రి అంత్యక్రియలకు దాతల ఆర్థిక సాయం





**నిర్మల్/ కుంటాల, జూన్ 5 (నిఘా న్యూస్):** దైవం చిన్నచూపు చూడడం వల్ల ఇద్దరు పుట్టుకతోనే దివ్యాంగులు ఆపై కడు పేదరికం, తల్లిదండ్రుల రెక్కాడితే గాని డొక్కాడని దీనస్థితి ఆదరించే తల్లి నాలుగు సంవత్సరాల క్రితమే దీర్ఘకాలిక వ్యాధులతో అకాల మరణం పొందింది. తల్లితండ్రి అన్ని తానై కూలీనాలి పనులు చేస్తూ ఉన్న దాంట్లో పిల్లలను పోషించే ఉన్న ఒక్క ఆధారం తండ్రి సైతం మంగళవారం మృతి చెందడంతో మూగ, చెవుడు తనంతో బాధపడుతున్న అమ్మా యిలు ఇద్దరు రోడ్డున పడ్డారు. తమకు పెద్ద దిక్కు అయిన తండ్రి సైతం దూర మవడంతో వారు గుండలవిసేలా రోదిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టి స్తున్నది. తండ్రి అంత్యక్రియలు ఎలా చేయాలో దిక్కు తోచక తమ బాధను ఎలా వ్యక్తపరచాలో మాటలు సైతం రాక కనిపించిన వారినల్లా కాళ్లవేళ్ల పడుతుండటం చూపరులను గుండెలను పిండేస్తున్నది. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రానికి చెందిన సాంగ్వి హంస శ్రీనివాస్ దంపతలుకు ఇద్దరు అమ్మాయిలు పుట్టుకతోనే మూగ, చివిటి వారు అనుభవిస్తున్న దుర్భర జీవితానికి కదు పేదరికం తోడయినప్పటికి దంపతులిద్దరూ ఏ మాత్రం వెనుకంజ వేయకుండా కూలీనాలి పనులు చేస్తూ తమ పిల్లలు ఇద్దరిని కంటికి రెప్పలా కాపాడుకున్నారు. పెద్దమ్మాయి అక్షయ (12) స్థానిక ప్రభుత్వ పాఠ శాలలో ఏడవ తరగతి చదువుతున్నది. మరో అమ్మాయి అనుప్రియ (9) ఇంటి వద్ద ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న హంస నాలుగు సంవత్స రాల క్రితం మృతి చెందింది. దీంతో చేసేదేమి లేక ఉన్న ఇద్దరు అమ్మాయిలని అన్నీ తానై సాంగ్వి శ్రీనివాస్ ఉన్నదాంట్లో పెంచుతూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. పిల్లలకు ఉన్న ఒక దిక్కు శ్రీనివాస్ సైతం గత కొంతకా లంగా వ్యాధుల బారిన పడి ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడి భారంగా జీవితం వెల్లదీస్తున్నాడు. చేతనైన సమయంలో కూలీ నాలి పనులు చేసుకుంటూ జీవి తాన్ని నెట్టుకొస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో శ్రీనివాస్ అక స్మాతుగా మంగళవారం మృతి చెందారు. ఉన్న పెద్ద దిక్కు తండ్రి సైతం దూర మవడంతో అక్కా చెల్లెలు ఇద్దరు గుండెలవిసేలా రోధిస్తున్నారు తండ్రి అంత్య క్రియలు ఎలా చేయాలో తెలియక చూడడానికి వచ్చిన చుట్టుపక్కల వారిని చేతులెత్తి మొక్కుతున్నారు. దాతలు ముందుకు వచ్చి దివ్యాంగులైన ఇద్దరు అమ్మాయిలకు పెద్ద మనసుతో చేయూతనిచ్చి ఆదుకోవాలని మానవతావా దులు తమకు తోచినంత సాయాన్ని వారి కుమార్తెలకు గూగుల్ పే ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

### ఫోన్ పేలో.. లంచం డబ్బులు

# వాపసు చేసిన ఈవో

**• అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న ఎంపిఓ • చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**ముస్తాబాద్, జూన్ 5(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి నిర్మాణం విష యంలో ఈవో రాజు అక్రమాలకు పాల్పడుతు న్నారని, అందుకు ఎంపీఓ శ్రీనివాస్ సహకరి స్తున్నారని డిపిఓకు ఫిర్యాదు చేసిన న్యాయ వాది సారుగు రాకేష్. ఫిర్యాదులోని వివరాల ప్రకారం ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయ తీలో ఈవోగా పని చేస్తున్న రాజు అనేక అవి నీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎలాంటి చర్యలు చేపట్టలేదని, మండల కేంద్రానికి చెందిన రాసమడుగు రాజు అనే వ్యక్తి తన ఇల్లు ముటేషన్ గురించి ఈవోని సంప్రదిం చగా మూటేషన్ చేయాలంటే 30వేల రూపా యలు ఖర్చు అవుతుందని తెలిపారని పేర్కొ న్నారు. ఇంటి నిర్మాణదారుడు అంత డబ్బులు ఎందుకని అడగగా లీగల్ గా చట్ట ప్రకారం ముటేషన్ సాధ్యపడదని, తనకు డబ్బులు ఇస్తేనే ముటేషన్ చేస్తానని లేకుంటే లేదని భయపెట్టడం జరిగిందని తెలిపారు. దీంతో అర్జిదారు ఐదు వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ఈఓ రాజుకు పంపించారు. పదివేల రూపాయలు నగదు రూపంలో ఈఓకు చెల్లించారని పేర్కొన్నారు. ఆన్లైన్లో అప్లై చేసు కోవాలని చెప్పారని, రెండు రోజుల తర్వాత మళ్లీ 10వేల రూపాయలు డబ్బులు కావాలని పై అధికారులకు చెల్లిస్తేనే ముటేషన్ అవుతుందని తెలిపారు. చేసేది ఏమీ లేక అడ్వకేట్ సారుగు రాకేష్ ను రాసమడుగు రాజు సంప్రదించి జరిగిన విషయాన్ని వివరిం చారు. ఈవో రాజును కొంతమంది మిత్రులతో కలిసి వెళ్లి ప్రశ్నించగా మీ డబ్బులు మీకు ఇస్తాను అని అర్జిదారుకు తిరిగి ఐదు వేల రూపాయలు ఫోన్ పే చేశారు. గతంలో ఈవో రాజుపై అనేక ఆరోపణలు ఉన్న పై అధికా రులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. నకిలీ పాస్ బుక్ లో వ్యవహారం కావచ్చు, సెట్ బ్యాక్ పేరుతో, ఇంటి నిర్మాణాల కోసం వచ్చిన వారి దగ్గర నుండి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలకు పాల్పడినట్లు తగిన ఆధారాలు డిపిఓకు సమర్పించామని అడ్వకేట్ సారుగు రాకేష్ తెలిపారు. ఈ విషయాన్ని ఇన్చార్జి ఎంపీఓ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా బాధ్యతారహితంగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ నేను ఎలాంటి చర్యలు తీసుకోనని మీ ఇష్టం వచ్చింది చేసుకోండని సమాధానం ఇచ్చారని వెల్లడించారు. ఈవో రాజు పై గతంలో వచ్చిన దొంగ రసీదు బుక్కులు ప్రింటింగ్ విచారణ డిపిఓ కార్యాలయంలో పెండింగ్లో ఉందని, అంబేద్కర్ విగ్రహం దగ్గరనే సెట్ బ్యాక్ లేకుండానే రోడ్డుపైనే మెట్లు వేయడం జరిగింది. దీనిపై చర్యలు తీసుకోవడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న ఈవో, అందుకు సహకరిస్తున్న ఎంపీఓ ల పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నేత బుర్ర రాజేశ్వర్ నేతృత్వంలో బుధవారం బిజెపి ఎంపీ విజేత ఈటలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తపరిచారు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఈటలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి లోని వివిధ పక్షాల నేతలు పాల్గొన్నారు.
**- రామంతపూర్, జూన్ 5 (నిఘా న్యూస్):**

## పోలీసులమని చెప్పి దోపిడీకి పాల్పడిన నిందితుల అరెస్టు



**కాప్రా, జూన్ 5 (నిఘా న్యూస్):** ఒంటరిగా వెళ్తున్న వృద్ధులను రోడ్డు మీద ఆపి మఫ్టీలో ఉన్న పోలీసులం అంటూ దృష్టి మరల్చి మోసపూరితంగా డబ్బులు కాజేస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం చర్లపల్లి పోలీసులు అరెస్టు చేశారు. గత నెల 30 తారీఖున చర్లపల్లి జైలు సమీపంలో నీలం రామారావు (68) వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కాశీ విశ్వనాథ్, దేవిదాస్ నాయక్ అనే ఇద్దరు వ్యక్తులు అతనిని ఆపి తాము పోలీసులమనీ చెప్పి తనిఖీ చేశారు. అతని నుంచి పర్స్ అడిగి తీసుకుని అతని దృష్టి మరల్చి పర్స్ నుంచి డబ్బులు దొంగిలించారు. ఆ తరువాత ఏమీ లేదని చెప్పి అతన్ని పంపించారు. ఇంటికెళ్ళి డబ్బులు దొంగిలించారనే విషయము గుర్తించిన రామారావు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి బుదవారం ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ఇలాంటి సంఘటలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా, మఫ్టీలో ఉన్న పోలీసులమని చెప్పి వాహన తనిఖీ అంటే వెంటనే 100 కు ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో... బుక్స్ యూనిఫామ్ అమ్మకాలపై నిషేధం

### రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



**కీసర, జూన్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో యూనిఫామ్ బుక్స్, టై,బెల్టు అమ్మొదని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీఈవో నోటీస్ని ఎస్ఎఫ్ఐ స్వాగతిస్తుం దన్నారు. ఈ నోటీస్ ప్రకటనకే పరిమితం కాకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో దోపిడిని అరికట్టడం కోసం సక్రమంగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల్లో బుక్స్, యూనిఫార్మ్, టై, బెల్టు అమ్మొద్దని మేడ్చల్ జిల్లా విద్య అధికారి విజయ కుమారి విడుదల చేసిన నోటీస్ని స్వాగతిస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ కార్పొరేటు సీబీఎస్సీ విద్యాసంస్థల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, ప్రభుత్వ అధికారి డీఈవో విజయ కుమారి ప్రకటన పేపర్ కే పరిమితం కాకుండా అన్ని విద్యా సంస్థలను కట్టడి చేయడం కోసం విద్య అధికారులు పర్యవేక్షణ చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా కోరుతున్నాము. ఇప్పటికే ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో క్లాస్ రూములలో విద్యాసంస్థలలో విపరీతంగా బుక్స్ యూనిఫామ్, టై,బెల్టు వచ్చి ఉన్నాయనీ వాటిని వెంటనే ప్రభుత్వ విద్య అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారులు నోటీస్ విడుదల చేసి ఇచ్చిన కూడా కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పట్టించు కోకుండా అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నోటీస్ కోసం పోరాటం చేసినట్టే రాబోయే రోజుల్లో ప్రవేట్ కార్పోరేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం కై పోరాటం చేస్తామని రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హెచ్చరించారు.

## పిఎంసి మేయర్ పై అవిశ్వాసం ఆగింది








**మేడిపల్లి, జూన్ 05 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం ఆగింది. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఆయన వర్గీయులు బుధవారం నాడు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిలిచిపోయింది. పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గీయులు బుధవారం అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అనూహ్యంగా మేయర్పై కార్పొరేటర్లు పెట్టిన చీటింగ్ కేసు నమోదు కావడంతో సీరియస్గా తీసుకున్న న్యాయస్థానం కేసు పుర్వపరాలు తేలే వరకు అవిశ్వాసం పెట్టొద్దని న్యాయస్థానం సూచిం చింది. పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గాను 14 మంది కార్పొరేటర్లు మే 06న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు నోటీస్ అందించారు. అయితే రెండు రోజుల అనంతరం కార్పొరేషన్ అభివృద్ధి కోసం సంతకాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వాడుకు న్నారని ఆరోపిస్తూ మే 07న నలుగురు కార్పొరేటర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వ్రాతపూర్వకంగా లేఖ అందచేశారు.కలెక్టర్ సదరు లేఖను పరిగణలోకి తీసుకోలేదు. దీంతో కార్పొరేటర్లు న్యాయ స్థానాన్ని ఆశ్రయించడంతో కలెక్టర్కు సదరు సంతకాలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారని కార్పొరేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఐపీసీ 420 కేసు నమోదు చేశారు. కేసు నమోదు మేరకు సదరు కేసు పూర్వాపరాలు తేలే వరకు ఏలాంటి అవిశ్వాసం పెట్టవద్దని మేడ్చల్ కలెక్టర్ నుండి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. అందుకు బుధవారం నాడు జరగాల్సిన అవిశ్వాసం నిలిచిపోయింది.

**మేయర్ అక్రమాలపై విచారణ జరపాలి..: అమర్ సింగ్, కార్పొరేటర్**

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారని కార్పొరేటర్ అమర్ సింగ్ అన్నారు. కేవలం తన అక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయానే ఆందోళనరో మేయర్ అనేక అక్రమ పద్దతులకు పాల్పడుతున్నరని అందులో భాగంగానే కార్పొరేటర్లను నయనో భయానో మచ్చిక చేసుకుని టూర్ ల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. మేయర్ గా జక్క వెంకట్ రెడ్డి తన పదవిని అడ్డుపెట్టుకుని చేసిన అక్రమాలపై త్వరలోనే విచారణ జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

**నిబంధనలకు విరుద్దంగా అవిశ్వాసం: మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

సభ్యులందరూ తమ అభీష్టం మేరకే అవిశ్వాసం తీర్మానం నోటీస్ పై సంతకాలు చేశారని కానీ కావాలనే కొందరు సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి తనపై తప్పుడు సంతకాలు చేశారని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. కలెక్టర్ తనకు లేని అధికారాలను ఉపయోగించి అవిశ్వాస తీర్మానం లేకుండా చేశారని. అదే సమయంలో తప్పుడు కేసులు నమోదు చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చెయ్యాలని చూస్తున్నారని వాపోయారు. పీర్జాదిగూడలో జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే మాకు న్యాయం జరుగుతుందనే ఆశిస్తున్నామని అన్నారు.

## వీధికుక్కల బెడదను తొలగిస్తాం

### బండ్లగూడ జాగీర్ మేయర్ లతా గౌడ్





**గండిపేట్, జూన్ 5 (నిఘా న్యూస్):** బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్లో వీధికుక్కల బెడద సమస్య రాకుండా చర్యలు తీసుకుంటానమని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్గౌడ్ అన్నారు.వికాస్ నగర్ కాలనీలో ఓ పిచ్చికుక్క ఇద్దరులను ఒక మహిళను దారుణంగా కరవడంతో విషయం తెలుసుకున్న కార్పొరేష మేయర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. కార్పోరేన్లో వీధికుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో వీధుల్లోకి చిన్నపిల్లలను విడిచి పెట్టవద్దన్నారు. కుక్కలు దాడి చేసే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు కార్పోరేషన్లో అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే బాదితులకు తక్షణ సాయం కింద తగినటువంటి వైద్య చికిత్స కోసం అర్థికర సహాయం అందజేశారు.

## జగన్ ను కలువనీయని...

# సీఎం పేషీలోని ధనుంజయ రెడ్డి

- ఎంతో చేశాం అయినా ఓటమి చెందాం
- అయినా ఓటమి కారణం అంత చిక్కడం లేదు
- జిల్లా వైసిపి అధ్యక్షుడు జక్కంపూడి రాజా



**జగ్గంపేట,జూన్5 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ లేనిరీతిలో అభివృద్ధి చేసాం.అర్హులకు పథకాల లబ్ది నేరుగా ఖాతాల్లో జమచేయించాం. అనునిత్యం ప్రజలతో మమేకమై, వారి కష్ట సుఖాల్లో పాలుపంచు కున్నాం. చివరకు కన్నతల్లికి ఒంట్లో బాగోలేక ఆసుపత్రిలో ఉన్నాసరే, పజలకోసం పనిచేశా. అయినా ఇంత దారుణంగా ప్రజలు ఎందుకు ఓడించారో అంతుబట్టడం లేదు అని జిల్లా వైసీపీ అధ్యక్షుడు జక్కంపూడి రాజా వాపో యారు. స్థానిక సంహిత కన్వెన్షన్ హాలులో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజాన గరం నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో గతంలో చేసిన అభివృద్ధితో పోలిస్తే 20, 30రెట్లు అభివృద్ధి గడిచిన ఐదేళ్లలో చేశామ న్నారు. 20వేల కుటుంబాలకు ఇళ్లపట్టాలు ఇచ్చామని, ఇంటి నిర్మాణానికి లోన్ కూడా మంజూరుచేయించామని,1773కోట్ల పైచిలుకు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, 1377 కోట్ల రూపాయలతో వివిధ సంక్షేమ పథకాలను అమలు చేశామని, అదేవిధంగా రాజానగరం మండలం కలవరిచర్ల గ్రామంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, నవరత్న పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించామని ఆయన వివరించారు.

నియోజకవర్గంలో లక్ష కుటుంబాలు ఉంటే 80వేల కుటుంబాలకు వద్దకు నేనే వెళ్ళాను. కాపు రిజర్వేషన్ కోసం శ్రమించిన ముద్రగడ లాంటి నాయకుడు అనేక మాటలు పడ్డారు. కాపుల కష్టాలను ఏనాడు పట్టించుకోని నాయ కులు హీరోలు అయిపోయారు. మరి హామీలు చూసి ప్రజలు మోస పోయారనుకోవాలా ప్రజల కోసం అనునిత్యం తపిస్తూ వారికి మంచి చేయా లని చూడడం మా తప్పా అనేది తెలియడం లేదు. సీఎం పేషీలో ఉన్న ధనుంజయ రెడ్డి లాంటి అధికారుల తీరు కూడా తమను దెబ్బతీసిందని కోరుకొండ దేవాలయ భూముల రీరిజిస్ట్రేషన్ వంటి సమస్యల గురించి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా సరే సదరు అధికారి పట్టించుకోలేదని జక్కంపూడి రాజా ఆవేదన చెందారు.మంచి మనసుతో ఉన్న జగన్ ఇలాంటి అధికారులను నమ్మడం వలన, వాళ్ళు భ్రమలో ఉంచేశారని ఆయన అన్నారు. మొత్తం మీద ఓటమికి గల కారణాలన్నీ విశ్లేషించుకుని ప్రజలతో మమేకమవు తామని ఆయన అన్నారు. ఆరునెలలు గడిస్తే ఇచ్చిన హామీలు ఈ ప్రభుత్వం ఎంతవరకు అమలు చేస్తుందో ప్రజలే గమనిస్తారన్నారు. ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా నెగ్గినవారికి అభినందనలు తెలిపారు.

### పీర్జాదిగూడలో మేయర్ పై

# ఆగిన అవిశ్వాసం




**మేడిపల్లి, జూన్ 5 (నిఘా న్యూస్):** ఓ జిల్లా కలెక్టర్ పరిపాలనాధికారిగా ఉన్న ఓ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ తనపై తానే అవిశ్వాసం పెట్టుకున్నాడు. ఇది మున్సిపల్ సభ్యుల ప్రాథమిక హక్కు కాబట్టి ఆ మేయర్ అవిశ్వాసం దరఖాస్తును స్వీకరించిన కలెక్టర్ జూన్ 5వ తేదీన అవిశ్వాసం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కానీ అవిశ్వాసం పెట్టాలని ఆర్డర్ జారీ చేసిన కలెక్టరే అవిశ్వాసం నిర్వహిం చడానికి కొన్ని నిముషాల ముందు అవిశ్వాసం ఆపాలని మరో ఆర్డర్ జారీ చేశాడు. కారణం మున్సిపల్ చట్టం అధికార కాంగ్రెస్ పార్టీ చుట్టమైంది. కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన ఆ కలెక్టర్ ఏకంగా మున్సినల్ చట్టానికి విరుద్ధంగా ఆర్డర్ జారీ చేశారు. ఆర్డర్ జారీ చేసింది మేడ్చల్ జిల్లా కలెక్టర్.

రాష్ట్రంలో అవిశ్వాసం పెట్టిన మున్సిపాలిటీలలో కోర్టు ఆర్డర్లు ఉంటే తప్పా అవిశ్వాసం ఎక్కడా కూడా ఆపలేదు. కానీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మాత్రం కోర్టు అభ్యంతరం లేకున్నా, సభ్యుల ప్రాథమిక హక్కుకు భంగం కలిగిస్తూ, మున్సిపల్ యాక్టుకు విరుద్దంగా క్లాజ్ 10 (1)పేజీ నంబర్ 416 మేడ్చల్ జిల్లా కలెక్టర్ తనకు లేని అధికారాలను కల్పించుకొని అవిశ్వాసం నిర్వహించాలని తాను జారీ చేసిన తానే అడ్డుకోవడం ఆ కలెక్టర్ పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చును. ఒక జిల్లా కలెక్టర్ హోదాలు ఉన్న వ్యక్తులు చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని కానీ, కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి చట్ట విరుద్దంగా ఆర్డర్ జారీ చేయడంపై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు తీవ్రమైన అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే కొన్ని సంతకాలను మభ్యపెట్టి సేకరించారని పోలీసులకు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదును ప్రామాణికంగా తీసుకుకొని కలెక్టర్ ఆర్డర్ జారీ చేశారు.

మరి ఆ సభ్యులది తప్పుదోవతో సంతకాలు సేకరించినట్లయితే కలెక్టర్ విచారణ సమయంలో ఎందుకు గుర్తించలేదు. అప్పుడే అవిశ్వాసం దరఖాస్తును ఎందుకు తిరస్కరించలేదని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అలాగే మేయర్ కు సరిపడ బలం లేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, చట్ట ప్రకారం అవిశ్వాసం నిర్వహిస్తే ఎవ్వరి బలాబలాలు ఏమిటో తేట తెల్లం అవుతాయి కదా అన్నారు. మరి అవిశ్వాసంను అడ్డకునేందుకు మేయర్ ను, అతని సహచర కార్పోరేటర్లను కిడ్నాప్ చేసేందుకు ఎందుకు యత్నించారని, నిర్వహించవద్దని కాంగ్రెస్ నాయకులు కోర్టును ఎందుకు ఆశ్రయించారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. కిడ్నాప్ యత్నాలు ఫలించక పోవడం, కోర్టులో చుక్కెదురు కావడంతో కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ పై ఒత్తిడి తెచ్చి కలెక్టర్ తో చట్టవిరుద్ధమైన ఆర్డర్లను జారీ చేయించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఇప్పటికైనా నిజాయితీగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాసం నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com